# సూర్య

www.suryaa.com

రంగారెడ్డి-వికారాబాద్ మేడ్చల్

శనివారం 13 జూలై 2024

పేజీలు : 11


## కాంగ్రెస్‌లో చేరిన రాజేంద్రనగర్ ఎమ్మెల్యే



- ప్రకాశ్‌గౌడ్‌కు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన సీఎం రేవంత్
- శంషాబాద్ మున్సిపల్ చైర్మన్, నార్సింగి మాజీ చైర్మన్, వైస్ చైర్మన్
- బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్
- కాంగ్రెస్‌లో చేరికతో రాజేంద్రనగర్ నియోజకవర్గం బీఆర్ఎస్ ఖాళీ

2 లో

# పార్టీ ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్‌లు పోటీ పడుతున్నాయి

- తెలంగాణ రాష్ట్ర బీజేపీ అధక్షులు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- తెలంగాణ రాష్ట్ర సమస్యలపై బీజేపీ రాజకీయ తీర్మాణాలు
- తెలంగాణ బీజేపీ భవిష్యత్తు కార్యాచరణపై ప్రత్యేకమైన చర్చా
- గాంధీభవన్-తెలంగాణ భవన్ దొందుదొందే... కిషన్‌రెడ్డి
- ఆర్ఆర్ లాంటి టాక్సులతో రేవంత్ రెడ్డి డిల్లీకి డబ్బులు పంపుతున్నారు
- రాష్ట్రంలో ఆరు నెలల్లోనే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది
- గ్యారంటీలను గాలికొదిలేసి కాంగ్రెస్ ప్రజలను మోసం చేస్తుంది
- పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టి చంపాలన్న సీఎం రేవంత్ రెడ్డిని ఏమనాలి
- తెలంగాణ అధికారమే లక్ష్యంగా నిరంతరం ప్రజా సమస్యలపై బీజేపీ పోరాడుతుంది





శంషాబాద్, మేజర్‌న్యూస్ (జూలై 12) : తెలంగాణ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్ పార్టీలు పోటీపడుతున్నాయని తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు కేంద్ర మంత్రి జి.కిషన్ రెడ్డి అన్నారు. శంషాబాద్‌లో భారతీయ జనతాపార్టీ తెలంగాణ రాష్ట్ర విస్తృత స్థాయి కార్యవర్గ సమావేశం రాష్ట్ర అధ్యక్షులు జి.కిషన్‌రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ముఖ్యఅతిధిగా పాల్గొనగా... కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్, ఎంపీలు కే.లక్ష్మణ్, ఈటెల రాజేంద్ర్, ధర్మపురి అరవింద్, డీకే అరుణ, రఘునందన్ రావ్, బోడం నగేష్‌లు బీజేఎల్పీ నాయకులు మహేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్యేలు రాజాసింగ్, వెంకట రమణారెడ్డి, ఇతర ఎమ్మెల్యేలు రాష్ట్ర పార్టీ పదాదికారులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో తెలంగాణ రాష్ట్రంలోరాష్ట్రంలో 8ఎంపీలు, 8ఎమ్మెల్యేలు 119 నియోజకవర్గాలో 46 స్థానాల్లో ఆదిక్యాన్ని ప్రదర్శించినందుకు తెలంగాణ ప్రజలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతు సెల్యూట్ తెలంగాణ నిర్వహించారు. రాష్ట్రంలో జరుగుతున్న తాజా రాజకీయ పరిస్థితులు, భవిష్యత్తులో బీజేపీ చేయబోయే కార్యచరణ, స్థానిక సంస్థల ఎన్నికలపై ప్రధానంగా చర్చ నిర్వహించారు. తెలంగాణ రాష్ట్రంలో బీజేపీ క్షేత్రస్థాయి బలోపేతానికి సభ్యత్వ నమోదు, లోక్‌సభ ఎన్నికల ఫలితాలపై, ప్రత్యేక చర్చ నిర్వహించారు. ఈ సందర్భంగా అధ్యక్షులు కిషన్ రెడ్డి మాట్లాడుతు... మిగతా 2లో

## అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తి చేయాలి

★ జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్



దోమ, మేజర్ న్యూస్ (జులై 12)ః వికారాబాద్ జిల్లా దోమ మండలం అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో ఆయా ప్రభుత్వ బడులలో కొనసాగుతున్న పనులను వేగవంతంగా చేపట్టి సత్వరమే పూర్తి చేయాలని కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు. దోమ మండలం లోని బొంపల్లి, బాసుపల్లి గ్రామాలలో ఉన్నత, మరియు ప్రైమరీ ప్రభుత్వ పాఠశాలలను కలెక్టర్ సందర్శించారు. మౌలిక సదుపాయాలు పెంపొందించేందుకు వీలుగా చేపట్టిన పనులను పరిశీలించారు. దోమ మండలంలోని బొంపల్లి ఉన్నత, ప్రాథమిక పాఠశాలలను, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లను సందర్శించారు. పాఠశాలల్లో వంట గది, వరండా, వాటర్ సంప్, టాయిలెట్స్ తదితర నిర్మాణాలు, మరమ్మతు పనులను పరిశీలించి, అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. మిషన్ భగీరథ నీరు సరఫరా జరుగుతోందా, వాటర్ సప్లై కనెక్షన్ ఉందా, నీటి సరఫరా విషయమై వివరాలు సేకరించి రిపోర్ట్ ఇవ్వాలని అధికారులకు ఆదేశించారు. మిగతా 3లో

## ప్రజలకు సేవ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

★ కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీలోఅసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్‌న్యూస్ (జులై 12)ః ప్రజాస్వామ్యానికి లోబడి ప్రజలకు సేవ చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని శాసనసభ సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు. శుక్రవారం వికారాబాద్ పట్టణ కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో షాదీ ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను లబ్ధిదా రులకు స్పీకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన 6 వాగ్దానాలను తప్పనిసరిగా నెరవేరు స్తుందన్నారు. ఇచ్చిన వాగ్దానాలను ఇప్పటికే ఒక్కొక్కటిగా నెర వేరుస్తూ ప్రజలకు చేర వేస్తున్నట్లు ఆయన తెలిపారు. గత ప్రభుత్వం రైతుబంధు పేరిట ప్రజాధనాన్ని వృధా చేయడం జరిగిందన్నారు.

మిగతా 3లో

## రేపు లష్కర్‌గూడకు సీఎం రేవంత్ రెడ్డి రాక



- గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్స్ అందజేత
- ఏర్పాట్లను పరిశీలించిన రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూల్-12) : అబ్దుల్లాపూర్‌మెట్ మండలం లష్కర్‌గూడ గ్రామంలో గీత కార్మికుల ప్రమాదాల నివారణకు చేపట్టిన కాటమయ్య రక్షణ కవచం ప్రయోగాత్మక శిక్షణ కార్యక్రమం ముగిసిన నేపథ్యంలో మిగతా 2లో

# పార్టీ ఫిరాయింపుల్లో కాంగ్రెస్-బీఆర్ఎస్‌లు పోటీ పడుతున్నాయి



**మొదటిపేజీ తరువాయి...** తెలంగాణ తెలంగాణల్లో గాంధీ భవన్‌కు తెలంగాణ భవన్‌కు తేడాలేకుండ పోయింది దొందూదొందే పార్టీ ఫిరాయింలో రెండు పార్టీలు పోటీపడుతున్నాయన్నారు. గతంలో కేసీఆర్ అక్రమంగా వసూలు చేసిన డబ్బులు దేశంలో బీజేపీ పార్టీకి వ్యతిరేకంగా ప్రాంతీయ పార్టీలకు పంపిణి చేశారన్నారు. నేడు రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఆర్‌ఆర్ టాక్స్ లాంటి టాక్స్‌ల ద్వార డిల్లీ పెద్దలకు పంచిపేడుతున్నారన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు నెలల్లోనే ప్రజల విశ్వాసాన్ని కోల్పోయింది ఆరు గ్యారంటీలు, 66 అంశాలతో వంద రోజుల్లో అమలు చేస్తామని అధికారంలోకి వచ్చి ప్రజలను మోసగిచ్చి హామీలు అమలు చేయకుండా కాలం గడుపున్నారన్నారు. నిరంకుశ విధానాలు రాషంలో ఎక్కడ చూసినా విధ్యార్థులు, యువకులు, మహిళలలు రైతులు ధర్నాలు నిర్వహిస్తే లాఠీ చార్జీలు చేసి అమనుషంగా ప్రవర్తిస్తున్నారన్నారు. పార్టీ మారిన ఎమ్మేల్యేలను రాళతో కొట్టి చంపాలన్న ముఖ్యమంత్రి రేవంత రెడ్డి ఆయనే అడ్డగోలుగా కండువాకప్పి పార్టీలో చేర్చుకుంటున్నారు. మరి ప్రజలు ఎవరికి బుద్ధి చెప్పలో ఆలోచించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ కొన్ని రాజకీయ తీర్మాణాలను ప్రవేశ పెట్టింది ఋణమాఫీ వాయిదా, రైతు భరోసా ఏదీ, విధ్యార్థులకు ఇచ్చిన యువ వికాసం గ్యారంటీ, క్షీణించిన శాంతి భద్రతలు, గ్రామ పంచాయతీలకు గ్రహణం, ధరణి ప్రక్షాళన, పునాది పడని ఇందిరమ్మ ఇళ్లు, కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి, ఫోన్ టాంపింగ్ అక్రమాలు, విధ్యుత్ కొనుగోలల్లో అవినీతి, ధాన్యం కుంభ కోణం, గొర్రెల పంపిణి స్కాం, రేషన్ కార్డులు, ఆయుష్మాన్ భారత్, ఫీజు రియంబస్మేంట్ తదితర అంశాలపై రాజకీయ తీర్మాణం చేశారు. అందరు ఆమోదించారు. ఈ అంశాలు నిత్యం ప్రజలు ఎదుకొంటున్న సమస్యలపై బీజేపీ నిరంతరం పోటాలు చేస్తు ప్రజల మధ్యలో వుండాలని తీర్మానించారు. 2026 తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పిదాలను ప్రజల మధ్యలో ఎండగడుతు.. అందరు బీజేపీ నాయకులు కార్యకర్తలు పనిచేయాలని తెలిపారు.



బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సమావేశనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ కు శాలువాతో సన్మానం చేసి, జ్ఞాపికను అందజేస్తున్న బీజేపీ రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహా రెడ్డి.

# విద్యా వెలుగులు సామాజిక గ్రంథాలయాలు

★ సెర్చ్ స్వచ్ఛంద సంస్థ ప్రయత్నం అమెజాన్ వెబ్ సర్వీసెస్ సహకారం ★ గ్రంథాలయం, అంగన్ వాడి కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మేల్యే సబితాఇంద్రారెడ్డి









కందుకూరు, మేజర్ న్యూస్ (జూలై 12): గ్రంథాలయాలు విజ్ఞాన భాండాగారాలు అని మాజీ మంత్రి, మహేశ్వరం ఎమ్మేల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. అమెజాన్ వెబ్ సర్వీసెస్, సెర్చ్ సంస్థ సహకారంతో శుక్రవారం కందుకూరు మండలం కొత్తూర్‌లో సామాజిక గ్రంథాలయం, నేదునూరులో అంగన్వాడి భవనాలను ఎమ్మేల్యే సబితారెడ్డి ఆయా సంస్థల ప్రతినిధులతో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా ఎమ్మేల్యే మాట్లాడుతూ... ఒక దీపం మరో దీపాన్ని వెలిగిస్తుందని, అన్ని దానాలలలో కన్న విద్యాదానం మహా గొప్పదని అన్నారు. అమెజాన్, సెర్చ్ సంస్థల సహకారంలో రంగారెడ్డి జిల్లా షాబాద్ నుండి మొదలుకొని కందుకూరు వరకు ఎన్నో సామాజిక అభివృద్ధి పనులు చేపట్టడం అభినందనీయమన్నారు. గ్రంథాలయాల ఏర్పాటుతో చిన్నారులు, విద్యార్థులు, నిరుద్యోగులకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. అన్ని వర్గాల వారికి పుస్తకాలనుపొందుపరిచి సకల సౌకర్యాలు కల్పించడం విశేషమని కితాబిచ్చారు. గ్రామీణ విద్యార్థులకు సామర్థ్యాలను పెంపొందించే జ్ఞానానికి మార్గాన్ని సులభతరం చేయడం జరుగుతుందన్నారు.పుస్తక పఠనంతో విద్యార్థులలో విషయ పరిజ్ఞానం, పెంపొందుతుందని, పదవ తరగతి,ఇంటర్ విద్యార్థులకు గ్రంథాలయాలు ఎంతో దోహదం చేస్తాయని సబితాఇంద్రారెడ్డి అన్నారు.కోచింగ్ సెంటర్లను ఏర్పాటు చేస్తామనడం అభినందించ విషయమన్నారు. సామాజిక భవనాలపై సోలార్ విధానం ఏర్పాటు చేస్తుడడం భారం తగ్గించడం అని అన్నారు. అమెజాన్ సంస్థ అంగన్వాడి కేంద్రాలను ఏర్పాటు చేయడం సంతోషకరమని అన్నారు. భవిష్యత్‌లో అమెజాన్ సంస్థ ద్వారా మరిన్ని సామాజిక అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని సబితారెడ్డి సూచించారు. కార్యక్రమంలో అమెజాన్ వెబ్ సర్వీసెస్ ప్రతినిధులు శ్రీ శంకర్, చైతన్య పాఠక్, విజయ్, సెర్చ్ సంస్థ ప్రతినిధులు పార్ధ సారథి, సురేస్, శ్రీ నాగరాజు, శివకృష్ణ, సుధాకర్, ఎంపీడీవో సరిత, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటి చైర్మన్‌లు సురసాని సురేందర్‌రెడ్డి,లక్ష్మీ నర్సింహరెడ్డి, మాజీ సర్పంచ్‌లు కాసుల రామకృష్ణారెడ్డి, నర్సింహ, వసంత కృష్ణ గౌడ్, నాయకులు మన్నే జయేందర్ ముదిరాజ్, ఆనంద్, బాబు గౌడ్, మండల కృష్ణ, మీగడ స్వామి, నవీన్, శేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# రేపు లష్కర్‌గూడకు సీఎం రేవంత్ రెడ్డి రాక



**మొదటిపేజీ తరువాయి...** గీత కార్మికులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా హాజరై తన చేతుల మీదుగా గీత కార్మికులకు కాటమయ్య రక్షణ కవచం కిట్స్‌ను అందజేయనున్నారు. ఈ కార్యక్రమం సందర్భంగా ఈ నెల 14వ తేది ఆదివారం నాడు లష్కర్‌గూడ గ్రామంలో నిర్వహించనున్న సభ ఏర్పాట్లను రంగారెడ్డి జిల్లా కలెక్టర్ శశాంక్, ఇబ్రహీంపట్నం ఎమ్మేల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి శుక్రవారం హాజరై సంయుక్తంగా పరిశీలించారు. కలెక్టర్ వివిద శాఖల అధికారులతో సభా ఏర్పాట్ల పై చర్చించారు. సీఎంతో పాటు పలువురు మంత్రులు, అధికారులు సైతం ఈ కార్యక్రమానికి రానున్న నేపథ్యంలో పోలీసులు సభా ప్రాంగణంతో పాటు పరిసర ప్రాంతాల్లో పోలీసు బందో బస్తుతో పాటు గట్టి నిఘాను ఏర్పాటు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మేల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది కుటుంబాలు కల్లుగీత వృత్తి పైనే ఆధార పడి జీవిస్తున్నాయన్నారు. ప్రతి యేట గీత కార్మికులు కల్లుతీసే క్రమంలో ప్రమాదాల గురై మరణించగా మరికొంత మంది శాశ్వతంగా అంగవైకల్యం భారిన పడుతున్నారన్నారు. రాబోయే రోజుల్లో ఇలాంటి ప్రమాదాలను నివారించేందుకు బీసీ వెల్ఫేర్ ఆధ్వర్యంలో కల్లుగీత కార్మికుల సంక్షేమం కోసం వారికి అండగా నిలిచేందుకు సీఎం రేవంత్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారన్నారు. గీత కార్మికులు ప్రమాదాల భారిన పడకుండా కాటమయ్య రక్షణ కవచం కిట్స్‌ను అందజేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన కాటమయ్య రక్షణ కవచం కిట్స్ రాష్ట్రంలోని లక్షలాది మంది గీత కార్మికులకు అండగా నిలుస్తుందన్నారు. గీత కార్మికుల సౌకర్యార్థం ప్రభుత్వం ప్రవేశపెడుతున్న ఈ సదవకాశాన్ని గీత కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మేల్యే సూచించారు.

# కాంగ్రెస్‌లో చేరిన రాజేంద్రనగర్ ఎమ్మేల్యే

రాజేంద్రనగర్, మేజర్‌న్యూస్ (జూలై 12) :

ఎప్పటి నుంచో కాంగ్రెస్‌లో చేరాలనే ఆలోచనలో ఉన్న రాజేంద్రనగర్ ఎమ్మేల్యే ప్రకాష్ గౌడ్ ఎట్టకేలకు శుక్రవారం సాయంత్రం తన అనుచరులతో కలిసి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ కండువా కప్పి ప్రకాష్ గౌడ్‌ను పార్టీలోకి ఆహ్వానించారు. ఎమ్మేల్యేతో పాటు నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, కౌన్సిలర్లు, మాజీ ఎంపీటీసీలు, ఎంపీపీలు, మాజీ సర్పంచ్‌లు, తదితర ముఖ్య నాయకులు కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఇందులో భాగంగానే... శంషాబాద్ మున్సిపాలిటీకి చెందిన చైర్మన్, నార్సింగి మున్సిపాలిటీకి చెందిన మాజీ చైర్మన్, వైస్ చైర్మన్, బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ మాజీ మేయర్ తదితరులు కాంగ్రెస్‌లో చేరారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చినప్పటినుంచి ప్రకాశ్‌గౌడ్ కాంగ్రెస్ పార్టీలో చేరుతాడని ఊహాగానాలు వచ్చిన విషయం తెలిసిందే. అలా ప్రచారం జరిగిన తీరును ప్రతిసారి ప్రకాష్ గౌడ్ కొట్టి పారేస్తూ వచ్చారు. చివరకు శుక్రవారం సాయంత్రం ముఖ్యమంత్రి నివాసంలో తన ముఖ్య అనుచరగణంతో పార్టీలోకి చేరారు. దీంతో రాజేంద్రానగర్ నియోజకవర్గంలో దాదాపు బీఆర్ఎస్ ఖాళీ అయ్యిందనే చెప్పాలి.

# బాలాజీ మిఠాయి బండార్‌ను ప్రారంభించిన మాజీ మంత్రి సబితా ఇంద్రారెడ్డి



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 12):మహేశ్వరం నియోజకవర్గంలోని మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నంది హిల్స్ బస్టాండ్ లోని శ్రీ బాలాజీ మిఠాయి బండార్ ను మాజీ మంత్రివర్యులు మహేశ్వరం నియోజకవర్గ శాసన సభ్యురాలు శుక్రవారం ప్రారంభించారు. షాప్ యజమాన్యం అతిథులను శాలువాతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బాలాజీ మిఠాయి భండార్ యజమాని, కార్పొరేషన్ డిప్యూటీ మేయర్ తీగల విక్రమ్ రెడ్డి, బి ఆర్ఎస్ అధ్యక్షుడు అర్కల కామేష్ రెడ్డి,కార్పొరేషన్ కార్పొరేటర్లు,వివిధ కాలనీలో అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, కాలనీవాసులు మహిళలు అభిమానులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# పుంజలా అలేఖ్యకు శుభాకాంక్షలు తెలిపిన ఎండి నయీమ్



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 12):తెలంగాణ సంగీత నాటక అకాడమి మండలి చైర్మన్ మామిడి పల్లి వాస్తవ్యులు పుంజలా అలేఖ్య వినయ్ కుమార్ కు వారి కార్యాలయంలో కలసి పుష్ప గుచ్చం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపిన మామిడిపల్లి వాస్తవ్యులు ఎండి నయీమ్ అడ్వకేట్, గుర్జన్ని గణేష్ గౌడ్ లు.ఈ సందర్భంగా మాట్లాడుతూ.మామిడి పల్లి కీ చెందిన దివంగత కేంద్ర మంత్రి, గవర్నర్, పి శివ శంకర్, కోడలు అయినా పుంజలా అలేఖ్య వినయ్ కుమార్‌కు పదవి రావడంతొ తమ గ్రామంలో సంబరాలు జరుపుకున్నామన్నారు.

# అమ్మ ఆదర్శ పాఠశాలల పనులను పూర్తి చేయాలి



దోమ మండల కేంద్రంలోమహిళసమైక్య నేతలతో మాట్లాడుతున్న దృశ్యం

ఇప్పటికే చాలావరకు పాఠశాలల్లో పనులు పూర్తయ్యాయని, ఇంకనూ పలు స్కూళ్లలో వివిధ దశల్లో కొనసాగుతున్న పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను ఆదేశించారు. అవసరమైన పనులను మాత్రమే చేపట్టాలని, నాణ్యతా ప్రమాణాలు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. వర్షాకాలం సీజన్ అయినందున పాఠశాలల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య మరియు ఉపాధ్యాయుల సంఖ్యకు సంబంధించి పూర్తి వివరాలు అడిగి తెలుసుకున్నారు. వన మహోత్సవంలో భాగంగా పాఠశాలల ఆవరణలో మూడువరుసలు మొక్కలు నాటేనీదుకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం దోమ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ప్రతి రోజు ఓపికి ఎంత మంది వస్తున్నారు అంబులెన్సు ఉందా, ఎంత మంది స్థాఫ్ ఉన్నారని వివరాలు అడిగి తెలుసుకున్నారు.. ఆసుపత్రి కి వచ్చిన పేసెంట్ల తో మాట్లాడి వారి ఆరోగ్య పరిస్థితు లపై ఆరా తీశారు. ఓ పి స్లిప్స్



దోమ మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన జిల్లా కలెక్టర్

అందుబాటులో ఉంచుకోవాలని సంబంధిత డాక్టర్ కు ఆదేశించారు. స్థానిక మహిళా సమైఖ్య కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళల తో మాట్లాడారు. మహిళలు సబ్సిడీ లోన్స్ తీసుకొని ఏమి పనులు చేస్తున్నారని అడుగగా కుట్టు మిషన్ లు, కోళ్ల ఫామ్స్, క్యాంటీన్ పెట్టుకొని నడుపుతున్నామని కలెక్టర్ కు తెలిపారు. ఐ కె పి ద్వారా ప్యాడి ప్రో క్యూర్ మెంట్ జరుగుతుందా, వివరాలు అడిగి తెలుసుకున్నారు. తధనంతరం దోమ మండలం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించారు.

వంట గది, టై లెట్స్, రన్నింగ్ వాటర్ అన్నింటిని పరిశీలించారు. మిషన్ భగీరత వాటర్ సప్లై ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశించారు. బాలికలు అందరితో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కలెక్టర్ గారి తో పాటు జిల్లా విద్యా శాఖ అధికారి రేణుక దేవి,ఎంపీడీఓ మహేష్ బాబు, తహసీల్దార్ పురుషోత్తం, ఇఇ బాబు శ్రీనివాస్, ఎమ్ఇఓ హరి చందర్, పద్మజ, ప్రధాన ఉపాధ్యాయులు, ఉపాధ్యాయులు, డాక్టర్ రజిత, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# స్పీకర్ ప్రసాద్ కుమార్‌ను కలిసిన ఐజి సత్యనారాయణ



స్పీకర్‌కు పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఐజి సత్యనారాయణ

ధారూర్ మేజర్ న్యూస్ (జూలై 12)ః మండల కేంద్రంలోని రైతు వేదికలో శుక్రవారం తెలంగాణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్‌ను ఐజి సత్యనారాయణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఐజి సత్యనారాయణ స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు పూల బొకే అందజేశారు. వీరి వెంబడి జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి, డి.ఎస్.పి శ్రీనివాస్ రెడ్డి,సీఐ రామకృష్ణ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కీసర లోని దళితుల భూముల విషయం పై..రైతులతో శామిర్ పేటలోని కలెక్టర్ కార్యాలయం లో మాజీ రాజ్యసభ సభ్యులు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు వి.హనుమంత రావు జిల్లా కలెక్టర్ గౌతం ను కలిసి వినతిపత్రం అంద జేశారు. మేడ్చల్ జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ (జులై 12)ః

# అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరస్తా వద్ద అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌కు వినతి



లక్ష్మణ్‌కు వినతి పత్రం అందజేస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 12) : పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ ఎన్‌టీపీసీ చౌరస్తాలో అండర్ పాస్ బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్‌ను శుక్రవారం ఆయన నివాసంలో మున్సిపాలిటీ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి మర్యాద పూర్వకంగా కలసి వినతి పత్రం అందజేశారు. పోచారం మున్సిపాలిటీ అన్నోజిగూడలో నూత నంగా కాలనీలు వెలుస్తున్నందున ఉద్యోగులు, విద్యార్థులు, వ్యాపారులు, ప్రజలు నిత్యం వేలాది మంది నగరానికి రాకపోకలు సాగిస్తున్నారని దీనితో రోడ్డు దాటుతు న్న క్రమంలో ప్రమాధాలకు గురైతున్నారు అని లక్ష్మణ్‌కు వివరించారు. సత్వరమే బ్రిడ్జి నిర్మాణానికి కృషి చేయాలని కోరారు. మున్సిపాలిటీ అభివృద్ధికి సహకరించా లని కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గొంగళ్ళ మహేష్ కురుమ పాల్గొన్నారు.

# ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలి



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 12)ః కుల్కచర్ల మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ విద్యాలయంలో పనిచేస్తున్న బోధనేతర సిబ్బంది ఆరోగ్యం పట్ల శ్రద్ధ వహించాలని కేజీబీవీ ప్రత్యేక అధికారిని దేవికిషన్ పేర్కొన్నారు. శుక్రవారం కుల్కచర్ల మండల కేంద్రంలోని కేజీబీవీలో బోధ నేతర సిబ్బందికి వైద్యులు ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా దేవి కిషన్ మాట్లాడుతూ... జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు మండల వైద్యులు బోధ నేతల సిబ్బందికి ఆరోగ్య పరీక్షలు నిర్వహించాలని చెప్పారు. వారు ఆరోగ్యంగా ఉన్నప్పుడే విద్యార్థులకు సరైన అవసరాలు సమకూర్చుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల వైద్య సిబ్బంది, కేజీబీవీ బోధ నేతర సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉంది



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్

ప్రభుత్వం రైతు భరోసా కింద ఎకరానికి 15 వేల రూపాయల చొప్పున చెల్లించేందుకు వీలుగా ప్రజాభిప్రాయ సేకరణ చేసేందుకు సబ్ కమిటీని వేయడం జరిగిందని ఆయన తెలిపారు. ప్రజా సేకరణ అనంతరం ఎన్ని ఎకరాలకు రైతు భరోసాను వర్తింపచేయాలో నిర్ణయం తీసుకున్న తర్వాత తప్పనిసరిగా రైతులకు పెట్టుబడి కింద ఎకరాకు 15 వేల రూపాయలు అందించడం జరుగుతుందని స్పీకర్ హామీ ఇచ్చారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు 2 లక్షల రూపాయల మేరకు రుణమాఫీ చేయడం జరుగుతుందని ఆయ న తెలిపారు. ఈ సందర్భంగా షాదీ ముబారక్ కింద 18 మంది లబ్ధిదారులకు, కళ్యాణ లక్ష్మి కింద 27 మంది లబ్ధిదారులకు స్పీకర్ చేతుల మీదుగా చెక్కులను పంపిణీ చేశారు. చెక్కుల పంపిణీ కార్యక్రమంలో ఇంచార్జ్ అదనపు కలెక్టర్ సుధీర్, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రమేష్ , ఫ్లోర్ లీడర్ సుధాకర్ రెడ్డి, ఆర్డీఓ వాసు చంద్ర, తహసిల్దార్ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో పాల్గొన్న లబ్దిదారులు

# నిషేధిత గుట్కా అమ్మితే చర్యలు తప్పవు

## • పెద్దేముల్ ఎస్ఐ గిరి వెల్లడి



పట్టుబడ్డ గుట్కా ప్యాకెట్లు

పెద్దేముల్, మేజర్ న్యూస్ (జూలై 12)ః తెలంగాణ ప్రభుత్వం నిషేదిం చిన గుట్కా అమ్మితే చర్యలు తప్పవు అని పెద్దేముల్ ఎస్ ఐ గిరి తెలిపారు. పెద్దెముల్ గ్రామంలో నిషేధిత గుట్కాలు అమ్ముతున్నారన్న నమ్మదగిన సమాచారంతో ఉదయం 10 గంటల సమయంలో పెద్దేముల్ ఎస్సై గిరి మరియు తన సిబ్బందితో కలిసి చాకలి సురేష్ కిరాణా షాప్ లో రైడ్ చేయగా తెలంగాణ ప్రభుత్వం నిషేధించినటువంటి 1680 గుట్కా ప్యాకెట్లు,( వీటి విలువ సుమారు 3710/- రూపాయలు) గల వాటిని పంచుల సమక్షంలో స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించి నట్టు తెలిపారు.

## బదిలీపై వెళ్తున్న ఉపాధ్యాయులకు ఘనంగా సన్మానం

## • బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్ గాదెలక్ష్మీ ముదిరాజ్



కుల్కచర్ల మేజర్ న్యూస్ (జూలై 12)ః ప్రభుత్వ ఉపాధ్యాయులంటేనే సమాజంలో సదాభిప్రాయం ఉంటుందని బాలికల ఉన్నత పాఠశాల చైర్మన్ గాదెలక్ష్మీ మహిపాల్ ముదిరాజ్ అన్నారు. మండల కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు బదిలీపై వెళ్లడంతో పాటల పాఠశాల చైర్మన్,ఉపాధ్యాయులు కలిసి ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గాదెలక్ష్మీ మహిపాల్ ముదిరాజ్ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థుల భవితాను ఉపాధ్యాయులేననిఆమె తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంఈఓఅబీబ్ అహ్మద్, జిహెచ్ఎం జైపాల్ రెడ్డి,బాలికలఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం సీఆర్పీలు విద్యార్థినిలు తదితరులు పాల్గొన్నారు.

## గ్యాస్ గృహ వినియోగదారులకు ఈ కేవైసీ తప్పనిసరి

### భారత్ గ్యాస్ నిర్వాహకులు కాంగారి ఆంజనేయులు



కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై 12)ః గ్యాస్ గృహ వినియోగదారులు ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించుకోవాలని భారత్ గ్యాస్ నిర్వాహకులు కాంగారి ఆంజనేయులు అన్నారు. శుక్రవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... గ్యాస్ వినియోగదారులు ఈకేవైసీ చేయని యెడల గ్యాస్ కనెక్షన్ రద్దు చేసి గ్యాస్ కనెక్షన్ కు సంబంధించి ఎలాంటి సబ్సిడీ వర్తించదు అని పేర్కొన్నారు. కాబట్టి గ్యాస్ కనెక్షన్ కలిగిన ప్రతి ఒక్కరూ ఈ కేవైసీ చేయించుకోవాలని ఆయన పేర్కొన్నారు.

# ఆమనగల్లులో వైభవంగా పూరిజగన్నాధ్ రథయాత్ర

▶▶ వివిధ ప్రాంతాల నుండి భక్తులు తరలివచ్చి రథయాత్రకు మంగళహారతులతో స్వాగతం ▶▶ స్వామివారి రథాన్ని లాగి మొక్కుబడులు తీర్చుకున్న నాయకులు, భక్తులు ▶▶ రథయాత్రలో ఆకట్టుకున్న విదేశీ భక్తుల నృత్యాలు, స్థానిక మహిళల కోలాటాలు

▶▶ అయ్యప్పకొండ నుండి మార్కండేయ టెంపుల్ వరకు డీజె సౌండ్ మోతలు, మహిళల కోలాటాల మధ్య వైభవంగా సాగిన పూరిజగన్నాధ్ రథయాత్ర







ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 12):హైద్రాబాద్ కూకట్‌పల్లి ఇస్కాన్ దేవాలయ సౌజన్యంతో చేపట్టిన పూరి జగన్నాధ్ రథయాత్ర శుక్రవారం ఆమనగల్లు పట్టణానికి చేరుకుంది. రథయాత్ర నిర్వాహణ వ్యవస్థా ప్రముఖులు పాపిశెట్టి రాము, తదితరుల ఆధ్వర్యంలో చేపట్టిన ఈ రథయాత్రకు ఆమనగల్లుతో పాటు సమీప మండలాలైన మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్, వెల్దండలకు చెందిన భక్తులు , యువజన సంఘాలు, మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా స్థానిక అయ్యప్పకొండ వద్ద మహిళలు మంగళహారతులతో రథయాత్రకు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం శ్రీశైలం - హైద్రాబాద్ జాతీయ రహదారిపై ఆనందమయంగా డిజె సౌండ్ మోతల మధ్య సాగిన ఈ రథయాత్రలో స్థానిక మహిళల కోలాటాలు, విదేశీ భక్తుల నృత్యాలు, గీతాలాపనలు ఆకర్షణగా నిలిచాయి. అదే విధంగా పట్టణంలోని వాసవీ కన్యకా పరమేశ్వరీ దేవాలయంలో ప్రత్యేక పూజలు, ప్రవచనాలు నిర్వహించారు. అంతకుముందు భక్తులు , స్థానికులు స్వామివారి రథాన్ని లాగి మొక్కుబడులు తీర్చుకున్నారు. అనంతరం రథయాత్ర నిర్వాహణ వ్యవస్థా ప్రముఖుల ఆధ్వర్యంలో భక్తులకు ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా రథయాత్రకు ఎలాంటి ఆటంకం కలుగకుండ ఆమనగల్లు సి.ఐ ప్రమోద్‌కుమార్, ఎస్.ఐ వెంకటేష్‌ల ఆధ్వర్యంలో పకడ్బందీ చర్యలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో రథయాత్ర నిర్వాహణ వ్యవస్థా ప్రముఖులు పాపిశెట్టి రాము, తల్లోజు వెంకటయ్య, ఎంగలి బాలకృష్ణ, దోమ మోహన్‌రెడ్డి, కండె లింగయ్య, తల్లోజు మధుచారి, ముక్కెరి కృష్ణయ్య, పాతకోట శ్రీశైలం, దార్ల చిత్తరంజన్‌దాస్, శ్రీనునాయక్, నర్సింహ్మగుప్త, సింగిల్‌విండో చైర్మన్ గంప వెంకటేష్, తలకొండపల్లి మాజీ ఎంపిపి సి.ఎల్ శ్రీనివాస్‌యాదవ్‌లతో ఆమనగల్లు మండలంలోని గ్రామాలు, తాండాలతో పాటు సమీప మండలాలైన మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్, వెల్దండ మండలాలకు చెందిన భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధులపట్ల అప్రమత్తంగా ఉండండి

## చైర్మన్ మధుమోహన్



మహేశ్వరం,మేజర్‌న్యూస్(జూలై12): సీజనల్ వ్యాధులపట్ల ప్రజలు అందరూ అప్రమత్తంగా ఉండాలని చైర్మన్ కాంటేకార్ మధుమోహన్ సూచించారు. శుక్రవారం తుక్కుగూడ మున్సిపాలీటీ కార్యాయంలో సీజనల్ వ్యాధుల గురించి వైద్య అధికారులతో సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా మధుమోహన్ మాట్లాడుతూ...ఇటీవల కురుస్తున్న వర్షాల వల్ల వరద నీరు ఎక్కడైన ,మంచి నీటి సరాఫరా లీకుకావడం నీరు కలుషితమయ్యే ప్రమాదం ఉందని పరిసరాలను పరిశుభ్రత ఉంచుకోవాని అన్నారు.నీరు నిల్వ ఉండడంతో దోమ పెరిగి వివిధ రకాల వ్యాధులు వస్తాయని వాటిని దృష్టిలో ఉంచుకోని ముందస్తూ చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ప్రజలు వర్షాం కాలంలో కాచి వాడబోసి నీటిని మాత్రమే త్రాగాలని ,నిల్వ ఉన్న పదార్ధాలను తినరాదని, వేడి పదార్ధాలను భుజించాలని అన్నారు.2 నుండి 15 సంవత్సరాల పిల్లలకు మెదడు వ్యాధి టీకాలను ఉచితంగా అందజేస్తున్నామని తెలిపారు.ప్రతి ఒక్కరూ బాధ్యతగా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ బి వెంకట్ రామ్, కౌన్సిలర్లు రాజమెని రాజు, నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మధ్యాహ్న భోజన కార్మికుల పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలి

★సీఐటియు మండల కన్వీనర్ బుట్టి బాల్‌రాజ్



కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 12): మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీటియు మండల కన్వీనర్ బుట్టిబాల్‌రాజ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఎంఈవో మనోహర్‌కు సంఘం అధ్యక్షుడు కళ్యాణ్ కార్ శ్రీనివాస్, కార్యదర్శి ప్రభావతిలతో కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ... కార్మికులకు గత ప్రభుత్వ బిల్లులు బకాయిలు ఉన్నాయని వాటి చెల్లించాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు కావస్తున్న మధ్యాహ్న భోజనకార్మికుల సమస్యలు పరిష్కరించడం లేదని విమర్శించారు.పెరిగిన ధరలకు అనుగుణంగా బిల్లులు చెలించాలని డిమాండ్ చేశారు. ఈ నెల 15 నుండి అన్ని మండల కేంద్రాలలో రిలే నిరహదీక్షలు చేపడుతామని తెలిపారు.

# రూ. 39.12 లక్షలు పలికిన కొబ్బరికాయల అమ్ముకొను హక్కు వేలం

★రూ.13.11లక్షలు పలికిన వాహనపూజ రశీదు రుసుము వసూలు వేలం



కడ్తాల్, మేజర్‌న్యూస్ (జూలై 12): కడ్తాల్ మండలం మైసిగండి మైసమ్మ దేవత శివాలయ, రామాలయ ఆవరణలో శుక్రవారం కొబ్బరికాయలు అమ్ముకొను హక్కుకు, వాహనపూజ రశీదు రుసుము వసూలు చేసుకొను హక్కుకు వేలం పాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ కార్యనిర్వాహణాధికారిణి ఆర్.స్నేహలత, ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోలీపంతూల ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఈ కార్యక్రమంలో భాగంగా కొబ్బరికాయలు అమ్ముకొను హక్కుకు ముగ్గురు పోటీపడగా మైసిగండికి చెందిన రామావత్ అమ్మునాయక్ 39లక్షల 12వేల రూపాయలకు వేలం పాటలో కొబ్బరికాయలు విక్రయించుకొను హక్కును పొందారు. అదే విధంగా వాహనపూజ రశీదు రుసుము వసూలు చేసుకోను హక్కుకు నిర్వహించిన వేలంపాటలో ముగ్గురు పాల్గొనగా మైసిగండి గ్రామానికి చెందిన కేతావత్ శివరాం 13లక్షల11వేల రూపాయలకు ఈ హక్కును దక్కించుకున్నారు.ఈ కార్యక్రమంలో దేవాదాయ శాఖ అధికారి వై.శ్రీనివాస్‌రెడ్డి, ఆలయ కార్యనిర్వాహణాధికారిణి ఆర్.స్నేహలత, ఫౌండర్‌ట్రస్టీ రామావత్ లక్ష్మిసిరోలీపంతూనాయక్, ఆలయ నిర్వాహకులు ఆర్.పి భాస్కర్, ఉప ప్రధాన అర్చకులు మాదారం యాదగిరిగౌడ్, ఆలయ ఉద్యోగులు బి.చంద్రయ్య, బొడియ నాయక్, క్రిష్ణ, రాములు, దేవేందర్, రమాదేవి, శ్రీనివాసులు, అమ్రు నాయక్, రాజు నాయక్, పరంసింగ్‌నాయక్, సుమన్ నాయక్ సిబ్బంది, స్థానికులు తదితరులు పాల్గొన్నారు.

# బీజేఎంసీ ఏడవ వార్డులో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంలో పాల్గొన్న కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని ఏడవ వార్డులో ప్రజలు సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని వార్డు కార్పొరేటర్ పద్మావతి పాపయ్య యాదవ్ అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలోని పద్మశ్రీ కాలనీలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కార్పొరేటర్ సమక్షంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పూలకుండీలలో నీళ్లు తొలగించడం, టైర్లు, కొబ్బరి బొండాలలో నీళ్లు తొలగించడం, దోమలు పుట్టకుండా, కుట్టకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై ప్రజలకు అవగాహన కల్పించారు. పరిసరాల పరిశుభ్రత ద్వారా ప్రజల ఆరోగ్యాన్ని కాపాడుటపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వార్డు అధికారి ఇమ్రాన్, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు పాపయ్య యాదవ్, రాజు యాదవ్, కాలనీవాసులు షోరెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# 3వ, 24వ డివిజన్‌లో పర్యవేక్షించిన మేయర్

★న్యూ మధురాపురి కాలనీలో డ్రైనేజీ నిర్మాణ పనులను పరిశీలించారు ★24వ డివిజన్ విశాఖ నగరంలో రోడ్ల మరమ్మతులు చేపట్టారు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 12):బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని అల్మాస్గూడ 3వ,24వ డివిజన్లో సమస్యలను పరిష్కరిస్తానని మేయర్ హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం లోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ మూడో డివిజన్ న్యూ మధురాపురి కాలనీలో డ్రైనేజీ సమస్యను తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ ప్రధాన కార్యదర్శి మేయర్ చిగిరింత పారిజాత నరసింహారెడ్డి పరిశీలించి అనంతరం రానున్న బోనాల పండుగ నేపథ్యంలో రోడ్లను పరిశీలించారు. తదుపరి 24వ డివిజన్ విశాఖ నగర్ లో పర్యటించారు. రోడ్ల మరమ్మత్తులు చేపట్టి బోనాల సందర్భంగా ప్రజలకు ఇబ్బందులు లేకుండా చూడాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో డి .ఈ. ఈ జ్యోతి రెడ్డి,కార్పొరేటర్ ఏనుగు రామిరెడ్డి, నాయకులు మాజీ జడ్పిటిసి సత్యనారాయణ, మహేశ్వరం యువజన కాంగ్రెస్ అధ్యక్షులు బోయపల్లి రాఘవేందర్ రెడ్డి, బడంగ్పేట్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బోయపల్లి గోవర్ధన్ రెడ్డి, నాయకులు ఏనుగు తిరుమల్ రెడ్డి, కుంచె నాగేందర్ గౌడ్, బోయపల్లి వెంకటరెడ్డి, నవారు మల్లారెడ్డి, దిండు శ్రీనివాస్ గౌడ్, భారతీయ జనతా పార్టీ నాయకులు రామిడి శురకర్ణ రెడ్డి, రామిడి వీర కర్ణ రెడ్డి, ఏఈఈ వినీల్ గౌడ్, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.



# వన మహోత్సవం తోనే పర్యావరణ పరి రక్షణ సాధ్యం

● వన మహోత్సవంలో మొక్కలు నాటే లక్ష్యాలని పూర్తి చేయాలి ● మేడ్చల్ జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ



కలెక్టర్ గౌతం పోట్రూ

మేడ్చల్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జులై 12)ః రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న వనమహోత్సవం కార్యక్రమంతోనే పర్యావరణ పరిరక్షణ సాధ్యమవు తుందని,జిల్లాలో నిర్దేశించిన వన మహోత్సవం లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత శాఖ అధికారులను జిల్లా కలెక్టర్ గౌతం పోట్రూ ఆదేశించారు.శుక్రవారం రోజున కలెక్టరేట్ లో విసి మీటింగ్ హాల్లో ఏర్పాటుచేసిన సమావేశంలో వనమహోత్సవం, అమ్మ ఆదర్శ పాఠశాల , ప్రజాపాలన కేంద్రాలు, మహిళా శక్తి అంశాలపై సంబంధిత అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ...వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా మున్సిపాలిటీలకు,మండలాలకు, జిల్లా అధికారులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని ఎంపీడీఓ లను,మున్సిపల్ కమిషనర్ లను,జిల్లా అధికారులను ఆదేశించారు.వనమహోత్సవం కార్యక్రమం కింద జిల్లాలో 63 లక్షల మొక్కలు నాటే లక్ష్యాన్ని నిర్ణీత వ్యవధిలోగా పూర్తి చేయాలన్నారు. జిల్లాలో మొక్కలు నాటేందుకు రెడీగా ఉన్నా యని తెలిపారు. వర్షాలు కురుస్తున్నందున మొక్కలు బ్రతికే అవకాశం ఎక్కువగా ఉన్నందున మొక్కలు నాటడం మొదలు పెట్టాలన్నారు. ప్రతి ఒక్కరు ఇంటిముందు మొక్కలు నాటేందుకు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. వృక్షాలు పెంచడం వల్ల ఆక్సిజన్ అందుతుందని అందువల్ల మానవ మనుగడకు వృక్షాలు పెంచడం ఎంతో మేలు చేస్తుందనీ అన్నారు. వన మహోత్సవంలో విరివిరిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. మున్సిపల్ అధికారులకు,ఎంపీడీవోలకు, జిల్లా అధికారులకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయుటకు పక్కా యాక్షన్ ప్లాన్ రూపొందించి మొక్కలు నాటే ప్రదేశాలను గుర్తించాలన్నారు. నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోని మొక్కలను సంరక్షించాలని కలెక్టర్ కోరారు.

**అమ్మ ఆదర్శ పాఠశాలలో అభివృద్ధి పనులను పూర్తి చేయాలి:**

జిల్లాలో అమ్మ ఆదర్శ పాఠశాలలో జరుగుతున్న అభివృద్ధి పనులు



సమావేశంలో మాట్లాడుతున్నకలెక్టర్ గౌతం పోట్రూ

పూర్తి చేసి ప్రభుత్వ పాఠశాలను అద్భుతంగా తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు.అమ్మ ఆదర్శ పాఠశాలలు చేపట్టిన పనులు చాలావరకు పనులు పూర్తయ్యాయని ఇంకను పలు స్కూల్లో వివిధ దశలో కొనసాగుతున్న పనులను పూర్తి చేయించాలని కలెక్టర్ సంబంధిత అధికారులను కోరారు. మండలాల వారీగా పనుల పురోగతిపై సమీక్షిస్తూ అధికారులందరూ తమకు కేటాయించిన పనులను పూర్తి చేయాలన్నారు అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా చేపట్టిన మైనర్ రిపేర్లు, ఎలక్ట్రిషన్, త్రాగునీరు టాయిలెట్స్, వంటి మౌలిక వసతుల పనులు చాలావరకు పూర్తయ్యాయని ఇంకా మిగిలి ఉన్న వాటిని త్వరగా పూర్తి చేయాలి అన్నారు. గతంలో పాఠశాలలో ఉన్న పరిస్థితులను అమ్మ ఆదర్శ పాఠశాల పనులు చేపట్టిన తర్వాత పాఠశాలల ఫోటోలను సమర్పించాలన్నారు. నాణ్యత ప్రమాణాలు పాటించేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలని సూచించారు. ఎలాంటి నిధుల కొరత లేదన్నారు.

**ప్రజా పాలన సేవ కేంద్రాలు అందుబాటులో ఉంచాలి**

మున్సిపాలిటీ,ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రజా పాలన సేవా కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కౌంటర్లు ఉండాలన్నారు. గృహజ్యోతి, మహాలక్ష్మి పథకం కింద వచ్చే దరఖాస్తులను వెనువెంటనే పరిష్కరించేలా చర్యలు చేపట్టాలన్నారు. ప్రజాపాలన దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులకు అందించిన గృహజ్యోతి, మహాలక్ష్మి ( గ్యాస్) పథకం విజయవంతంగా కొనసాగేలా అమలు తీరును పర్యవేక్షించాలని అధికారులకు ఆదేశించారు. ప్రజా పాలనలో వచ్చిన దరఖాస్తులను ఆన్లైన్లో డేటా విభాగంలో కంప్యూటర్ చేయడానికి ఆపరేట్లను అందుబాటులో ఉండేలా చూడాలన్నారు. ఎక్కువగా దరఖాస్తులు వచ్చినయెడల రెండు సిస్టమ్ లు కూడా ఉపయోగించాలి అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ సాంబశివరావు, జిల్లా విద్యాశాఖ అధికారి విజయ కుమారి, జిల్లా ఫారెస్ట్ ఆఫీసర్ జానకిరామ్, మున్సిపల్ అధికారులు, ఎంపీడీవోలు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాలపై కొత్తగా వచ్చిన చట్టాలపైఅవగాహన కలిగి ఉండాలి

● ఎస్ఐ పి శంకర్

యాలాల మేజర్ న్యూస్ (జూలై 12)ః సైబర్ నేరాలపై నూతనగా వచ్చిన చట్టాలపై పూర్తిగా అవగాహన కలిగి ఉండాలి మద్యపానం సేవించి డ్రంకన్ డ్రైవ్‌లో పట్టుపడితే జరిమానాతో పాటు జైలు శిక్ష విధించడం జరుగుతుందని ఎస్ఐ పి.శంకర్ పేర్కొన్నారు. సోషల్ మీడియా ఎంత వేగంగా విస్తరిస్తున్నదో.. అంతే వేగంతో సైబర్ నేరాల ఉచ్చులో యువత పడిపోతున్నారని తెలిపారు. సైబర్ నేరాలు నూతన చట్టాలపై పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరి చేతిలో ఆండ్రాయిడ్ ఫోన్లు వచ్చాయన్నారు. ఇప్పుడు రైతులను ముఖ్యంగా టార్గెట్ చేస్తున్నారు జాగ్రత్త ఉండాలి సోషల్ మీడియా ప్రభావం ఎక్కువ ఉన్నదని, దీనికి రెట్టింపుగా సైబర్ నేరగాళ్ల సంఖ్య కూడా పెరుగుతున్నదన్నారు. ఏదో ఒక లింక్ పంపించి,ఆశ చూపడంతో అమాయక యువత వారి ఉచ్చులో పడి నిలువునా దోపిడీకి గురవుతున్నారని పేర్కొన్నారు. అవగాహనతోనే సైబర్ నేరాలను నివారించే అవకాశం ఉన్నదన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ యాదయ్య గౌడ్ యాలాల పోలీస్ నవీన్, వెంకటేష్, సందీప్, శ్రీనివాస్ సిబ్బంది రైతులకు ముఖ్యంగా వాగన కలిగి ఉండాలి అన్నారు.



అవగాహన కల్పిస్తున్న దృశ్యం.

# తాండూరును అక్రమ సెటిల్మెంట్లకు కొందరు అడ్డాగా మారుస్తున్నారు

● ఇక్కడ ఎమ్మెల్యే కుటుంబపాలన సాగుతుంది
● నా హయాంలో వచ్చిన నిధులతోనే పనులు సాగుతున్నాయి ● మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి వెల్లడి



మీడియా సమావేశంలొ మాట్లాడుతున్న పైలెట్

తాండూరు మేజర్ న్యూస్ (జూలై 12)ః కాంగ్రెస్ పార్టీ కి చెందిన కొందరు నేతలు తాండూరు ను అవినీతి అక్రమాలకు అడ్డాగా మారుస్తున్నారు అని తాండూరు తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు ఇక్కడ ఎమ్మెల్యే కుటుంబ సభ్యుల దే పాలన సాగుతుందని ఆయన అన్నారు. తాండూరు పట్టణంలోని ఆయన నివాసంలో శుక్రవారం నాడు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాండూరు అక్రమ అడ్డాగా మార్చి ఇతరులను బెదిరింపులకు గురి చేస్తున్నారని ఆయన చెప్పారు. ఇతర పార్టీలకు చెందిన వారిని వేదించడం పద్ధతి కాదు అని అన్నారు. తాండూరు ప్రాంతంలొ ఉన్నా ఖనిజ సంపదను దోచుకుంటున్నారని ఇసుక మాఫియా కు అంతు లేకుండా పోహిందని అన్నారు. నేను ఎమ్మెల్యే గా ఉన్నప్పుడే 1600కోట్ల రూపాయాల నిధులు తెచ్చాను అని ఆ నిధులతోనే ఇప్పుడు అభివృద్ధి పనులు సాగుతున్నాయి అని పైలెట్ రోహిత్ రెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనతో కొన్ని నెలల్లోనే ప్రజలు విసుగు చెందుతున్నారు అని ఆయన అన్నారు. తాండూరు టౌన్ లో మున్సిపల్ పరిస్థితి అధ్వానంగా తయారైందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ పాలనను చూసి ఇప్పుడు ప్రజలు బాధ పడుతున్నారని అన్నారు. ఈ సమావేశంలో బిఆర్ ఎస్ పార్టీకి చెందిన సీనియర్ నేతలు శ్రీ శైల రెడ్డి, రాజు గౌడ్, నర్సి రెడ్డి, శ్రీనివాస్ చారి, విజయ్, రాజప్ప, వెంకట్ రెడ్డి, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటికి మొక్కల పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి



ఇంటింటికి మొక్కలను పంపిణి చేస్తున్న చైర్మన్ చంద్రారెడ్డి.

కీసర,మేజర్‌న్యూస్ఃప్రతి ఇంటి ఆవరణలో ప్రజలందరూ భాధ్యతగా ఆరు మొక్కలను నాటాలని నాగారం మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. నాగారం మున్సిపల్ పరిధిలోని 4వ వార్డు శేషాద్రి నగర్ వనమహోత్సవం శుక్రవారం వైభవంగా జరిగింది. ఇందులో భాగంగా మున్సిపల్ చైర్మన్ కౌకుట్ల చంద్రారెడ్డి ఇంటింటి మొక్కల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఇంటికి ఆరు మొక్కలు తమ వంతుగా నాటాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ జి. రాజేంద్రకుమార్, కౌన్సిలర్ బుద్ధవరం తిరువెంగళ లక్ష్మి, మున్సిపల్ మేనేజర్ కే. చంద్రశేఖర్, డిప్యూటీ ఇంజనీర్ సుదర్శనం రఘు, కాలనీవాసులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

## పనులలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి

● పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి



సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 12) : సీసీ రోడ్డు నిర్మాణ పనులలో నాణ్యత లోపిస్తే కఠిన చర్యల ఉంటాయని పోచారం మున్సిపల్ చైర్మన్ బోయపల్లి కొండల్ రెడ్డి అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి నారపల్లి సప్తగిరి కాలనీలో మున్సిపాలిటీ సాధారణ నిధులు దాదాపు రూ. 5లక్షలతో నూతనంగా వేస్తున్న సీసీ రోడ్డు పనులను శుక్రవారం చైర్మన్ పరిశీలించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ పనులు చేపట్టాలని సూచించారు. నిర్లక్ష్యం చేస్తే ఊరుకునేది లేదని హెచ్చరించారు. మున్సిపాలిటీలో అన్ని వార్డులలో మౌలిక సదుపాయాల కల్పనకు కౌన్సిల్ పెద్ద పీఠవేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రవీందర్, కాలనీ వాసులు కృష్ణా రావు, గోపాల కృష్ణ, నాగేంద్రబాబు, సింహాచలం, హరి, భాస్కర్, దాసు, సూపర్ వైజర్ గాంధారీ అశోక్, సదనంద్ తదితరులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

● పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్



ఎస్.ఎల్.ఎన్.ఎస్ కాలనీలో పర్యటించి సమస్యలు తెలుసుకుంటున్న వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్, కౌన్సిలర్ చింతలర రాజశేఖర్.

ఘట్‌కేసర్ రూరల్, మేజర్‌న్యూస్(జులై 12) : ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నామని పోచారం మున్సిపల్ వైస్ చైర్మన్ నానావత్ రెడ్యా నాయక్ అన్నారు. పోచారం మున్సిపాలిటీ పరిధి అన్నోజిగూడ శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి కాలనీలో శుక్రవారం మార్నింగ్ వాక్‌లో కౌన్సిలర్ చింతల రాజశేఖర్‌తో కలసి కాలనీలో పర్యటించి ప్రజల నుండి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం భూగర్భ డ్రైనేజీ, తాగునీటి వ్యవస్థలను పరిశీలించారు. ఈ సందర్భంగా వైస్ చైర్మన్ రెడ్యా నాయక్ మాట్లాడుతూ దశలవారిగా సమస్యల పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. మున్సిపాలిటీలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్ద పీటవేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో మునిపల్ ఏఈ మహిపాల్ యాదవ్, నాయకులు శేఖర్, మున్సిపల్ సిబ్బంది, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ భూములను ఆక్రమిస్తే కఠిన చర్యలు

**★జిల్లా స్పెషల్ డిప్యూటి కలెక్టర్ జి.వి రాజు ★పులిమామిడి 77 సర్వేనంబర్ ప్రభుత్వ భూమి పరిశీలన**





కందుకూరు, మేజర్‌న్యూస్ ( జూలై 12): ప్రభుత్వ సీలింగ్ భూములను అక్రమిస్తే ఉపేక్షించేది లేదని,చట్టరిత్యా కఠినంగా శిక్షించబడుతుందని రంగారెడ్డి జిల్లా ప్రత్యేక డిప్యూటి కలెక్టర్ జి.వి రాజు తెలిపారు. శుక్రవారం కందుకూరు మండలం పులిమామిడి గ్రామ సర్వేనంబర్ 77 ప్రభుత్వ భూమిని పరిశీలించారు. ప్రభుత్వ భూమి అన్యక్రాంతం అయినట్లు గుర్తించి బోర్డు నాటారు. పూర్తి వివరాలను జిల్లా కలెక్టర్‌కు నివేదిక సమర్పిస్తామని ఈసందర్భంగా పేర్కొన్నారు. ఆయన వెంట రెవెన్యూ ఇనిస్పెక్టర్ శ్రీకాంత్, సర్వేయర్ పాండురంగారెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా జల్‌పల్లిలో ఫామ్ హౌస్‌లు

**★స్విమ్మింగ్ పూల్ లో ఈత కొడుతూ విద్యుత్ షాక్కు గురై 18 మందికి ప్రమాదం ★ఇద్దరి పరిస్థితి విషమం**



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జూలై 12):జల్ పల్లిలో ఫామ్ హౌస్ లు ప్రమాదకరంగా మారుతున్నాయి. అనుమతులు లేకుండా ఇష్టారాజ్యంగా నిర్మాణం చేపట్టి ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారు. జల్‌పల్లి మున్సిపాలిటీ మరాఠా భవన్ సమీపంలో ఉన్న ఫ్లోరాల్ వ్యాలీ ఫామ్ హౌస్ లో స్విమ్మింగ్ చేస్తూన్న 18 మందికి విద్యుత్ షాక్ తగిలి ప్రమాదానికి గురయ్యారు. ఈ ఘటన పహాడీషరీ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం. నాంపల్లి మినార్ మసీద్ సమీపంలో నివాసముంటున్న సయ్యద్ అహ్మద్ తన కుటుంబ సభ్యులు 45 మందితో కలిసి వారాంతపు సెలవుల నిమిత్తం ఈనెల 11 గురువారం జల్ పల్లి లోని ఫ్లోరల్ వ్యాలి ఫామ్ హౌస్ కు వచ్చారు. వారిలో కొందరు ఆహారం సిద్ధం చేస్తుండగా, మరికొందరు 18 మంది సభ్యులు స్విమ్మింగ్ పూల్ లో ఆడుతున్నారు. సుమారు 1:గంటల సమయంలో స్విమ్మింగ్ చేస్తున్న 18 మందికి విద్యుత్ షాక్ తగిలి ప్రమాదానికి గురయ్యారు. స్విమ్మింగ్ పూల్ పైనుండి హై టెన్షన్ వైర్లు వెళ్లడం,పూల్ లో ఈత చెట్లు ఉండడం ఆ వైర్లు చెట్లకు తాకి వాటి ద్వారా స్విమ్మింగ్ పూల్ లో ఉన్న 18 మంది విద్యుత్ షాక్ కు



గురయ్యారు. పర్వేజ్,అర్మాన్, సమీర్, అమీర్,అతీఫ్,అయాన్,సుమేర్, సదియ, అజ్రా, మహీన్, అర్షియా, ఆసిమా విద్యుత్ షాక్ తగిలి గాయపడ్డారు. అప్రమత్తమైన కుటుంబ సభ్యులు వెంటనే చికిత్స నిమిత్తం మైలార్దేవ్ పల్లి శ్రీనివాస ఆసుపత్రికి తరలించారు. అందులో పర్వేజ్ 22 సంవత్సరాలు,అర్మాన్ 14 సంవత్సరాలు గల ఇద్దరి పరిస్థితి విషమంగా ఉందన్నారు. సంబంధిత అధికారుల అనుమతి లేకుండా నిర్వాహకులు ఆ ఫామ్ హౌస్ నడుపుతున్నారని, హై టెన్షన్ వైర్లకు తాగిన ఈత చెట్లను నిర్లక్ష్యంగా పెంచి, నిర్లక్ష్యంగా ఉన్న ఫామ్ హౌస్ నిర్వాహకుల పైన చట్టరీత్య చర్యలు తీసుకోవాలని సయ్యద్ అహ్మద్ పహాడీ షరీఫ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# పూర్వ ప్రాథమిక విద్యా సంరక్షణపై అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ





ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జూలై 12): ఆమనగల్లు ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆమనగల్లు, మాడ్గుల, తలకొండపల్లి, కడ్తాల్ మండలాలకు చెందిన 220 మంది అంగన్‌వాడీ టీచర్లకు శుక్రవారం మాడ్గుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల ఆవరణలో ఇ.సి.సి.ఇ (పూర్వ ప్రాథమిక విద్యా సంరక్షణ)పై శిక్షణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఐసిడిఎస్ సిడిపిఓ రోజా ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమంలో మాస్టర్ ట్రైనర్ పార్వతి అంగన్‌వాడీ టీచర్లకు శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆరు బ్యాచ్‌లుగా విభజించి ప్రతి బ్యాచ్‌కు మూడురోజులపాటు శిక్షణ ఇచ్చారు. అదే విధంగా అంగన్‌వాడీ టీచర్లందరికి ప్రియదర్శిని పుస్తకాలను అందజేశారు. శిక్షణలో భాగంగా 0 నుండి 4యేండ్లలోపు చిన్నారుల సమగ్రాభివృద్ధి, ప్రాముఖ్యత,అంగన్‌వాడీలలో పిల్లలకు ఏ విధంగా ఆటపాటలతో కూడిన శిక్షణ ఇవ్వాలన్న అంశాలపై అంగన్‌వాడీలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్లు శబరి, సరళ, కవిత, మమత, బాలమణి, పద్మ, తిరుమల, ఆయా మండలాల అంగన్‌వాడీ టీచర్లు పులికంటి గీత, యాదమ్మ, చంద హైమావతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల ప్రశాంత జీవనానికి పోలీసుశాఖ కృషి వెలకట్టలేనిది

**- మండల పరిషత్ తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి**



మాడ్గుల, మేజర్‌న్యూస్ (జూలై 12): శాంతిభద్రతల పరరక్షణ, నేరాల అధుపులో పోలీసుశాఖ అలసత్వానికి తావివ్వరాదని మాడ్గుల మండల పరిషత్ తాజా మాజీ కోఆప్షన్ సభ్యులు తుమ్మ జోజిరెడ్డి కోరారు. ప్రజలంతా ప్రశాంత జీవనం సాగించడానికి పోలీసుశాఖ రాత్రింబవళ్ళు తేడా లేకుండా నిరంతర నిఘాతో చేస్తున్న కృషి వెలకట్టలేనిదని ఆయన పేర్కొన్నారు. మాడ్గుల మండల పోలీస్ నూతన సర్కిల్ ఇన్‌స్పెక్టర్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన పలుస నాగరాజుగౌడ్‌ను శుక్రవారం జోజిరెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండలంలో రాజకీయ, సామాజికపరిస్థితులను నూతన సి.ఐ కి వివరించి మండలంలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండ పోలీసుశాఖ పకడ్బందీ చర్యలు చేపట్టాలని కోరినట్లు చెప్పారు.

# గట్టు గిరి ఖాతాలో సేవా రంగంలో మరో డాక్టరేట్ అవార్డు



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 12): మహేశ్వరం నియోజకవర్గంలోని బడంగ్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ నాదర్గుల్ లో మాతృదేవోభవ అనాధాశ్రమం నిర్వహిస్తున్న గట్టుగిరి ఖాతాలో ఐఎస్ఓ సర్టిఫైడ్ మనం ఫౌండేషన్ 8వ వార్షికోత్సవంలో భాగంగా ఆయన చేస్తున్న సేవలను గుర్తించి వారికి డాక్టరేట్ ఇచ్చి ప్రతిభ అవార్డు అందజేశారు. ఈ సందర్భంగా ఘట్టగిరి మాట్లాడుతూ... నేను చేస్తున్న సేవలను గుర్తించి నాకు ఇంత గొప్ప అవకాశం ఇచ్చి డాక్టరేట్ పద్మ ప్రతిభ అవార్డు అందించిన మనం ఫౌండేషన్ యాజమాన్యం చక్రవర్తికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. గట్ట గిరి అలాగే మీ అందరి ఆదరణ ప్రోత్సాహం ఆశీస్సులు ముందు ముందు మరిన్ని కార్యక్రమాలు చేసేందుకు ప్రోత్సహించాలని ఆకాంక్షించారు.

# ఇబ్రహీంపట్నం-అనాజ్‌పూర్ బస్సు పున:ప్రారంభం



అబ్దుల్లాపూర్‌మెట్, మేజర్‌న్యూస్ (జూలై-12) : ఇబ్రహీంపట్నం వయా అనాజ్‌పూర్ మీదుగా హయత్‌నగర్ వరకు గతంలో నడిచిన ఐబీపీ డిపో బస్సును శుక్రవారం తిరిగి పున:ప్రారంభించారు. అనాజ్‌పూర్ గ్రామ పంచాయతీ వద్ద గ్రామస్తులతో కలిసి ఇబ్రహీంపట్నం డిపో అధికారులు ప్రారంభించారు. గతంలో ఈ మార్గంలో ఉన్న ఈ సర్వీస్‌ను రోడ్డు మరమ్మత్తుల కారణంగా నిలిపివేశారు. ఈ విషయాన్ని గ్రామ పెద్దలు స్థానిక ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి దృష్టికి తీసుకెళ్లి నిలిచిపోయిన బస్సు సర్వీస్‌ను తిరిగి ప్రారంభించాలని కోరారు. దీంతో స్పందించిన ఎమ్మెల్యే వెంటనే ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్‌కు ఫోన్ చేసి బస్సును పున:ప్రారంభించాలని ఆదేశించారు. ఈ మేరకు డిపో అధికారులు బస్సును ప్రారంభించారు. కాగా గ్రామస్తులు బస్సుకు ప్రత్యేక పూజలు చేసి పూల తోరణాలతో అలంకరించి ఘనంగా స్వాగతం పలికారు. తమ గ్రామానికి తిరిగి ఆర్టీసీ బస్సును పున:రుద్ధరించేలా కృషి చేసిన ఎమ్మెల్యేకు, ఇబ్రహీంపట్నం డిపో అధికారులకు గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకుడు చిలుకా మధుసూదన్ రెడ్డి, ప్రవీణ్, గ్రాస్తులు పాల్గొన్నారు.

# కన్నుల పండువగా పోచమ్మ బోనాలు

**-ఉత్సవాలను ఘనంగా నిర్వహించిన సొసైటి చైర్మెన్ వెంకట్‌రెడ్డి దంపతులు**





చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 12) ః చేవెళ్ల చంద్రారెడ్డినగర్ కాలనీలో నూతనంగా నిర్మించిన పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమాలు మూడు రోజులు ఘనంగా జరిగాయి. శుక్రవారం పోచమ్మ బోనాలు కన్నుల పండువగా నిర్వహించారు. మహిళలు బోనాలను అందంగా ముస్తాబు చేసి పోతరాజు విన్యాసాలు, శివసత్తుల పునాలు, డప్పుల దరువులతో ఊరేగింపుగా ఆలయంకు వచ్చి అమ్మవారికి నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. బోనాల ఉత్సవాలకు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ స్పీకర్ గడ్డం ప్రసాద్‌కుమార్, చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య, బిత్తిరి సత్తి, నియోజకవర్గం ఇంచార్జీ పామెన భీంభరత్ హాజరై అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. బోనాల ఉత్సవాలను ఘనంగా జరిపించిన చేవెళ్ల సహకార సంఘం చైర్మెన్ దేవర సమతావెంకట్‌రెడ్డి దంపతులను కాలనీవాసులు అభినందించారు. ఉత్సవాల్లో మహిళలు, భక్తులు, కాలనీవాసులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో తెలంగాణ పొల్యూషన్ కంట్రోల్ బోర్డు మెంబర్ చింపుల సత్యనారాయణరెడ్డి, డీసీసీ మాజీ అధ్యక్షుడు వెంకట్‌స్వామి, నాయకులు వసంతం, కృష్ణారెడ్డి, నాయకులు తదితరులు ఉన్నారు.

# తాండూరులో బిజీ బిజీ గా గడిపిన తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి

● సన్మానాలు, పూజల్లో పాల్గొన్న పైలెట్



పూజలో పాల్గొన్న పైలెట్



తాండూరు మేజర్ న్యూస్ (జూలై 12)ః తాండూరు లో జరిగిన వివిధ కార్యక్రమాల్లో శుక్రవారం నాడు స్థానిక తాజా మాజీ ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డి బిజీ బిజీగా గడిపారు ఉదయం నుంచి సాయంత్రం వరకు అయన సన్మాన కార్యక్రమం, దేవాలయాల్లో జరిగిన పూజ కార్యక్రమాల్లో పాల్గొని బి ఆర్ ఎస్ పార్టీ కి చెందిన నేతలతో కలిసి ముచ్చటించారు. వివిధ మత సంస్థలకు చెందిన పెద్దలు రోహిత్ రెడ్డి నివాసానికి చేరుకొని ప్రత్యేక పూజలు,ప్రార్ధనలు చేసి ఆశీర్వదించారు. ముందుగా రోహిత్ రెడ్డి పట్టణంలోని బద్రేశ్వర దేవాలయం, సంగమేశ్వర ఆలయం, పాత తాండూరు లో నీ నిజం శాయి దర్గాలో పూజలు, ప్రార్ధనలు చేశారు ఇటీవలనే పదవీ కాలం పూర్తి చేసుకున్న ఎంపీపీ, జెడ్ పి టి సి, ఎంపిటీసీ లను తాజా మాజీ ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి సన్మానం చేశారు రోహిత్ రెడ్డి తాండూరు రాకతో ఆయన నివాసానికి పార్టీ శ్రేణులు, పలువురు నేతలు పెద్ద సంఖ్యలో చేరుకొని ఆయన తో మాట్లాడారు దేవాలయాల దగ్గరకు వెళ్ళినప్పుడు కూడా పలువురు మహిళలు పైలెట్ తో మచ్చటించరు రోహిత్ రెడ్డి వెంట తాండూరు టౌన్ నేతలతో పాటు సెగ్మెంట్ లోని తాండూరు బషీరాబాద్ యాలలా పెద్దెముల మండలలకు చెందిన నేతలు ఉన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తాం

● ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి
● కుల్కచర్లలో కల్యాణలక్ష్మి చెక్కుల పంపిణీ



లబ్ధిదారులకు చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే



మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే

కుల్కచర్ల రూరల్, మేజర్ న్యూస్ (జూలై అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తామని ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని రైతువేదిక అవరణలో లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్ చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతి నిరుపేద కుటుంబాలకు ఆరు గ్యారెంటీ పథకాలను పక్కాగా అమలు చేసి నెరవేరుస్తామని అన్నారు. త్వరలో కళ్యాణ లక్ష్మి చెక్కుతో పాటు తులం బంగారం ఇవ్వడానికి ప్రభుత్వం సంసిద్ధమవుతుందని తెలిపారు. అంతకుముందు వన మహోత్సవ కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటి నీరు పోశారు. ఆయన మాట్లాడుతూ.. మొక్కల సంరక్షణకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని పేర్కొన్నారు. ఎంపీపీ సత్యహరిచంద్ర, డిసిసి ఉపాధ్యక్షులు బొలసాని భీంరెడ్డి, బ్లాక్ బి అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్, మండల అధ్యక్షులు ఆంజనేయులు, ఎంపీడీవో రామకృష్ణ నాయక్, తహసిల్దార్ మురళీధర్, పిఎసిఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, స్థానిక పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి, కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి గోపాల్ నాయక్, నాయకులు మోత్కూరు వెంకటేష్, కృష్ణయ్య, మహేష్, జలీల్, తదితరులు పాల్గొన్నారు.

# ఓగులాపూర్ గేటు వద్ద బైకును ఢీకొన్న లారీ

● ప్రమాదంలో విరిగిన కాలు, చెయ్యి
● చికిత్స కోసం తాండూర్ తరలింపు
● అప్పటికే మృతి చెందినట్లు డాక్టరు వెల్లడి



ఆసుపత్రికి తరలిస్తుండగా మృతి చెందిన లాలయ్య



ప్రమాదంలో నుజ్జు నుజ్జు అయిన బైకు

కోటపల్లి మేజర్ న్యూస్ (జూలై 12)ః లారీ డ్రైవర్ అజాగ్రత్త వల్ల ఓ బైకును ఢీకొన్న సంఘటనలో బైక్ పై ఉన్న వ్యక్తి మృతి చెందిన సంఘటన కోటపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో శుక్రవారం చోటుచేసుకుంది. ఇందుకు సంబంధించి కోటపల్లి ఎస్సై స్రవంతి తెలిపిన వివరాల ప్రకారం... వికారాబాద్ జిల్లా దారూర్ మండలం అవుసుపల్లి గ్రామానికి చెందిన పరిగి లాలయ్య (40)వ్యక్తి బైక్ నం. ఎపి 29 బిక్యూ 7645 పై తన బార్య బారతమ్మను అత్తగారి ఇల్లు అయిన పెద్దేముల్ గ్రామంలో దింపి మద్యానం 01: 15 గంటలకు తిరిగి అవుసుపల్లి వెళ్ళడానికి వస్తుండగా మార్గ మధ్యలో ఓగ్లాపూర్ గెట్ సమీపంలో గల కల్వర్ట్ దగ్గర ఎదురుగా వస్తున్న లారీ నెంః టిఎస్ 25 డబ్ల్యు 6187 డ్రైవరు నిర్లక్ష్యంగా, అజాగ్రత్తగా నడుపుతూ వచ్చి లాలయ్య బైక్ ను డీకొనగా లాలయ్య చెవిలోనుంచి రక్తం రావడంతో పాటు ఎడమకాలు , చేయి కూడా విరిగి ఛాతిలో గాయం అయ్యింది. జరిగిన సంఘటన స్థలంలో సదరు వ్యక్తులు గమనించి అంబులెన్స్ కు కాల్ చేసి సమాచారాన్ని అందిం చారు. స్పందించిన అంబులెన్స్ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని గాయపడిన వ్యక్తిని వెంటనే అంబులెన్స్ లో వేసుకుని తాండూరు ప్రభుత్వాసు పత్రికి తరలించి చికిత్స చేసేందుకు ప్రయత్నించగా వ్యక్తిని చూసిన డాక్టర్ అప్పటికే చనిపోయాడని వెల్లడించాడు. మృతుని అన్న పరిగి యాదయ్య పిర్యాదు లారీ డ్రైవరు సుందర్ పై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.



# భావితరాలకు ఆక్సిజన్ ఎంతో అవసరం

● కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్



మొక్కలు నాటుతున్న దృశ్యం.

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 12)ః భావితరాలకు ఆక్సిజన్ ఎంతో అవసరమని బోడుప్పల్ కార్పొరేషన్ కార్పొరేటర్లు బింగి జంగయ్య యాదవ్, కొత్త చందర్ గౌడ్ లు అన్నారు. ఈ మేరకు శుక్రవారం 1వ డివిజన్ పరిధిలోని శ్రీ విలేజ్ కాలనీలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా కమిషనర్ జి రామలింగంతో కలిసి మొక్కలు నాటారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రతి ఒక్కరు విధిగా మొక్కలు నాటినప్పుడే పుష్కలంగా ఆక్సిజన్ తో పాటు సమయానుకూలంగా వర్షాలు కురుస్తాయని అన్నారు. భావితరాలకు ప్రాణవాయువు ఎంతో అవసరమని ఈ సందర్భంగా వారు వ్యాఖ్యానించారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పల్లెలను ప్రగతి పథంలో నడిపించాలి

● మొక్కలు నాటి వారిని సంరక్షిద్దాం
● పల్లె ప్రకృతి వనం సందర్శించిన గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ కమిషనర్ షఫీ ఉల్లా



పూడూరు మేజర్ న్యూస్ (జులై 12)ః మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ కమిషనర్ షఫి ఉల్లా అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని మిర్జాపూర్ గ్రామంలో పల్లె ప్రకృతి వనం,క్రీడా ప్రాంగణం,నర్సరీలను ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు రోడ్లకు ఇరువైపులా మొక్కలను నాటాలని సూచించారు. పండ్ల తోటల పెంపకానికి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపారు. నాటిన ప్రతి మొక్కను పరిరక్షించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో డిపిఓ జయసుధ, ఎంపీడీవో పాండు ,ఏపీవో రాములు, పంచాయతీ కార్యదర్శి మురళి గౌడ్, ఈసీ అశోక్, టిఏలు శ్రీనివాస్, సుధాకర్, బాలాజీ ఎల్లయ్య, ఫీల్డ్ అసిస్టెంట్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం

● ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్య
● ఎంఈఓ హరిశ్చందర్



పూడూరు మేజర్ న్యూస్ (జులై 12)ః ప్రభుత్వ పాఠశాలలోనే నాణ్యమైన విద్యను అందిస్తున్నామని ఎంఈఓ హరిశ్చందర్ అన్నారు శుక్రవారం మండల పరిధిలోని అంగడిచిట్టంపల్లి గ్రామంలో ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... విద్యార్థులు క్రమం తప్పకుండా పాఠశాలకు వెళ్లేటట్లుగా తల్లిదండ్రులు ప్రోత్సహించాలన్నారు విద్యార్థుల హోంవర్క్ పరిశీలించి, ప్రత్యేక శ్రద్ధ వహించాలని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో నైపుణ్యం కలిగిన ఉపాధ్యాయులు ఉంటారని మీ పిల్లలకు బంగారు భవిష్యత్తుకు ఉందని అన్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఖాజా మైనోద్దీన్ మాట్లాడుతూ.. పాఠశాలను సంపూర్ణ ఇంగ్లీష్ మీడియంగా మారుస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలలో చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నవీన్ నాయకులు విట్టలయ్య, మాజీ ఉపసర్పంచ్ రవి, మాజీ ఎస్ఎంసి చైర్మన్ రవి, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు, విజయ్ కుమార్, స్వప్న, పద్మజ, కడుమూరు పాఠశాల ఉపాధ్యాయులు హరీష్ ,మధు, అంగన్వాడీ టీచర్లు విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆగస్టు తర్వాత కళ్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం

- వికారాబాద్ ప్రాంతానికి ఇండస్ట్రీస్ తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పిస్తా
- మండలాన్ని ఆదర్శ మండలంగా తీర్చిదిద్దుతా
- తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్



సమావేశంలో మాట్లాడుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్



చెక్కులను అందజేస్తున్న స్పీకర్ ప్రసాద్‌కుమార్

ధారూర్ మేజర్ న్యూస్ (జూలై 12)ః ఆగస్టు తర్వాత కళ్యాణ లక్ష్మి చెక్కులతో పాటు తులం బంగారం రూపాయలు కూడా చెక్కుతో కలిపి ఇస్తామని తెలంగాణ రాష్ట్ర శాసన సభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ అన్నారు.శుక్రవారంమండల కేంద్రంలోని రైతు వేదికలో కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ చెక్కుల పంపిణీ తో పాటు, ధారూర్ బాలికల ఉన్నత పాఠశాల, మండల పరిధిలోని కేరెల్లి, అల్లిపూర్, కుక్కింద, గ్రామాలలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం చెట్లకు పుట్టలకు రైతుబంధు పేరుతో డబ్బులు వేసిందని కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధును రైతు భరోసాగా మార్చి ఎకరాకు 7000 రూపాయలు అందిస్తామని అన్నారు.రావలసిన నిధులు రాలేవు అభివృద్ధి కార్యక్రమాలు చేయలేదు ఇంతకుముందు ఉన్న ప్రభుత్వం ఏదైతే ఉండే నో ఆ ప్రభుత్వం రాష్ట్రంలో ఆర్థిక సంక్షోభం సృష్టించిందన్నారు. తిరిగి కుదుట పడాలంటే ఒక సంవత్సరం సమయం పడుతుందన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి పెద్ద ఎత్తున కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ధారూర్ మండలాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని కోట్ పల్లి,సర్పన్ పల్లి,లక్మాపూర్, ప్రాజెక్టుల అభివృద్ధికి కొత్త ఏజెన్సీకి ఇచ్చి అభివృద్ధి చేస్తామని ఏజెన్సీ వారు అపాయింట్ చేసి ఇరిగేషన్ కు సంబంధించిన ప్రాజెక్టులు ఏవైతే ఉన్నాయో అన్నిటినీ బాగు చేస్తామని తెలిపారు. వర్షాలు పడి ప్రాజెక్టులు నిండాలని నీళ్ల సదుపాయం కలగాలని కోట్ పల్లి ప్రాజెక్ట్ కు 110 కోట్ల రూపాయలు తీసుకురావడం జరిగిందని అన్నారు.మీరు ఇచ్చిన అవకాశాన్ని నా అనుభవంతో ధారూర్ మండలాన్నే కాకుండా వికారాబాద్ ను ఐదు సంవత్సరాలలో రూపురేఖలు మారుస్తామని అభివృద్ధి చేస్తామని అన్నారు. 10 సంవత్సరాల నుండి ఎంప్లాయ్మెంట్ లేదు నిరుద్యోగులు కూడా చాలామంది ఉన్నారు.వికారాబాద్ ప్రాంతానికి ఇండస్ట్రీస్ తీసుకొచ్చి నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పించాలని కోట్ పల్లి ప్రాజెక్టుకు 110 కోట్ల రూపాయలతో టూరిజం ఏర్పాటు కోసం పెట్టడం జరిగిందని ఎంప్లాయ్మెంట్ క్రియేట్ చేయాలని ఉద్దేశంతో నిధులు మంజూరు చేయడం జరిగిందని అలాగే అనంతగిరి హిల్స్ అందరికీ తెలుసు ఈ రాష్ట్రంలోనే పేరు ప్రాఖ్యాతలుగాంచిన అనంతగిరి పెద్ద ఎత్తున అభివృద్ధి కార్యక్రమాలు తీసుకుంటామని ముఖ్యమంత్రి ఉంది అని ముగ్గురు ప్రైవేట్ వ్యక్తులు వచ్చి పవర్ ప్రజెంటేషన్ ఇవ్వడం జరిగిందని 500 కోట్ల తో అభివృద్ధి చేస్తామని చెప్పడం జరిగిందని 3000 మందికి ఉద్యోగాలు కల్పిస్తామన్నారు.6 గ్యారంటీలలో కొన్ని అయినవి కొన్ని కాలేవు ఆగస్టు సెప్టెంబర్ కల్లా ఆరు గ్యారంటీలలో సంక్షేమ కార్యక్రమాలు ప్రతి ఇంటికి అందించే విధంగా ప్రయత్నం చేస్తానని మహిళలకు ఇంటి యజమానులకు 2500 రూపాయలు ఇస్తామని చెప్పినం కానీ ఇవ్వకపోవడానికి కారణం ఆర్థిక సంక్షోభం ప్రస్తుతం ఆర్థిక సంక్షోభంలో రాష్ట్రం ఉన్నది కాబట్టి అందించడం లేదు అందించాలంటే ఇంకొక ఆరు నెలల నుండి 8 నెలల సమయం పడుతుందని అందరికీ అందించే విధంగా కృషి చేస్తానని అన్నారు.మీ గ్రామాలలోకి వచ్చి మీ గ్రామాలలో ఉన్న దేవుళ్ళ మీద ఒట్టేసి ఆరు గ్యారంటీలు మీ ఇంటి వద్దకు తీసుకువచ్చే బాధ్యత నాదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి, తాసిల్దార్ సాజిదా బేగం, ఎంపీడీవో నరసిహులు,మాజీ జెడ్పిటిసి రాములు, సీనియర్ నాయకులు బుజ్జయ్య గౌడ్,బాబా ఖాన్, లింగంపల్లి అశోక్ ముదిరాజ్, యునూస్,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల సమస్యల పరిష్కారానికి చొరవ

- కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్



రోడ్డుకు మరమ్మతులు చేయిస్తున్న కార్పొరేటర్ ప్రతినిధి

గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 18 వ వార్డులో రోడ్ల వ్యవస్థను పటిష్టం చేస్తామని కార్పొరేటర్ ప్రతినిధి గోకరి సురేష్‌గౌడ్ అన్నారు. శుక్రవారం వార్డు పరిధిలోని ధాత్రి కాలనీ నుంచి సాయి ద్వారకామాయి కాలనీ వెళ్లే రోడ్డు ఇటివల కురిసిన వర్షాల కారణంగా దెబ్బ తినడంతో రోడ్లను మరమ్మతుచేయించారు. ఈ సందర్భంగా గోకరి సురేష్‌గౌడ్ మాట్లాడుతూ.. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకొని పని చేస్తున్నామన్నారు. మంచినీరు, రోడ్లు, వీధిదీపాలు, డ్రైనేజీ, పారిశుద్ధ్యం వంటి పనులతో పాటు పార్కులు, స్మశానవాటికలు, ఇతర సమస్యలపైనా తాము దృష్టి పెట్టామన్నారు. ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడ్డా తమకు తెలియజేయాలని, పరిష్కరించేందుకు వెనుకాడబోమని వివరించారు. ఈ సందర్భంగా కాలనీవాసులు కార్పొరేటర్‌కు ధన్యవాదాలు తెలిపారు.

# ఎస్పి కార్యాలయాన్ని తనిఖీ చేసిన మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ



ఐజికి స్వాగతం పలుకుతున్న ఎస్పి నారాయణరెడ్డి

వికారాబాద్ జిల్లా ప్రతినిధి, మేజర్ న్యూస్ (జూలై 12)ః మల్టీ జోన్ ఐజి సత్యనారాయణ శుక్రవారం జిల్లా పోలీస్ కార్యాలయాన్ని సందర్శించారు. ఐజి సత్య నారాయణ ను జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి పూల మొక్కను అందించి స్వాగతం పలికారు. అనంతరం ఎఆర్ పోలీస్ గార్డ్ అధికారులతో ఐజి గౌరవవందనం అందుకున్నారు. అనంతరం ఐజి సత్య నారాయణ జిల్లా ఎస్పీ నారాయణ రెడ్డి తో జిల్లాకు సంబంధించిన పలు విషయాలపైన చర్చించారు. ఈ కార్యక్రమంలో డీటీసీ అదనపు ఎస్పీ పీవీ మురళీధర్ ,తాండూర్ డీఎస్పి బాల కృష్ణారెడ్డి, ఎ ఆర్ డీఎస్పీ వీరేష్, సిఐలు, ఆర్‌ఐలు, ఎస్‌ఐలు, ఆర్‌ఎస్‌ఐలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించుకోవాలి

- ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి



ప్రభుత్వ మొక్కలు నాటుతున్న ఎమ్మెల్యే సబితారెడ్డి

కందుకూరు, మేజర్‌న్యూస్ (జూలై 12): ప్రతి ఒక్కరు మొక్కలు నాటి సంరక్షించుకోవాలని మాజీ మంత్రి,మహేశ్వరం ఎమ్మెల్యే సబితాఇంద్రారెడ్డి అన్నారు. వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా శుక్రవారం కందుకూరు మండలంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... భూమండలంలో సమస్త జీవరాశులకు చెట్లే ఆధారమని, భవిషత్ తరాలకు వన సంపదను అందించడం కోసం చెట్లను పెంచాలన్నారు.ప్రకృతిపై నేటి విద్యార్థులకు అవగాహన కలిగిండాలని సూచించారు. మన విద్యాలయాలలో మొక్కలు నాటి పర్యావరణాన్ని సంరక్షించుకోవాలని సబితారెడ్డి తెలిపారు. కార్యక్రమంలో ఎంపీడివో సరిత, ప్రిన్సిపాల్ ఉమాదేవి, పీఏసీఎస్ చైర్మన్ చంద్రశేఖర్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్‌లు సురసాని సురేందర్‌రెడ్డి, లక్ష్మీ నర్సింహరెడ్డి, సీనియర్ నాయకులు ఆనేగౌని అంజయ్య గౌడ్, కాకి దశరథ ముదిరాజ్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు మన్నే జయేందర్ ముదిరాజ్, మాజీ సర్పంచ్‌లు వరికుప్పల గోవర్ధన్,జి.గోపాల్‌రెడ్డి, యాదయ్య, మాజీ ఎంపీటీసీలు రాజశేఖర్‌రెడ్డి, ఇందిరదేవేందర్,సురేష్, నాయకులు మేఘనాథ్‌రెడ్డి, దామోదర్ గౌడ్, ఆనంద్, ప్రకాష్‌రె డ్డి, సామయ్య, కొండల్‌రెడ్డి, బర్కం వెంకటేష్, తాళ్ల కార్తిక్, బొక్క దీక్షిత్‌రెడ్డి, నవీన్, గొర్రెంకల రామకృష్ణ, లక్ష్మణ్ చారీ,తదితరులు పాల్గొన్నారు.

# విద్యుత్ షాక్ తో పంచాయతీ కార్మికుడు మృతి



మృతి చెందిన కార్మికులు

ఎద్దెముల్, మేజర్‌న్యూస్ (జులై 12)ః పెద్దేముల్ మండల పరిధిలోని ఇందూర్ గ్రామంలో శుక్రవారం వీధి దీపాలకు సంబందించిన పనులు చేస్తుండగా ఒక్కసారిగా విధ్యుత్ సరఫరా కావడం తో వెంకటప్ప(32) అక్కడికక్కడే మృతి చెందాడు. విధ్యుత్ అధికారుల నిర్లక్ష్యం వల్లనే ఈ ప్రమాదం జరిగింది అని వెంకటప్ప కుటుంబ సభ్యులు ఆందోళన చేపట్టారు. మృతి చెందిన వెంకటప్పను తాండూరు జిల్లా ఆస్పత్రికి తరలించారు.

# కొత్తూర్ వై జంక్షన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం

- మూడు లారీలు ఢీ- ఒకలారీ బోల్తా
- లారికిందపడి ఒకరి మృతి, మరొకరికి తీవ్రగాయాలు



ప్రమాదంలో మృతిచెందిన అంజయ్య
(ఇన్‌సెట్లో మృతుడు అంజయ్య ఫైల్)



ప్రమాదంలో ఒకదానికొకటి ఢీకొన్న లారీలు, డిసిఎం

కొత్తూరు, మేజర్‌న్యూస్ (జూలై 12): కొత్తూర్ మున్సిపాలిటి పరిధిలోని వై జంక్షన్ వద్ద శుక్రవారం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో మూడు లారీలు ఢీకొని ఒక లారీ బోల్తా పడగా లారీకింద పడి ఓ వ్యక్తి దుర్మరణం పాలయ్యాడు. అదేవిధంగా మరో వ్యక్తి తీవ్ర గాయాలకు గురయ్యాడు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం కొత్తూర్ మండలం పెంజర్ల గ్రామానికి చెందిన కె.అంజయ్య అనే వ్యక్తి తన స్కూటీపై సొంత గ్రామానికి వెళ్తున్న క్రమంలో కొత్తూరు వై జంక్షన్ వద్ద ఎదురెదురుగా వస్తున్న రెండు లారీలు, ఒక డీసీఎం ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో ఫుల్ లోడుతో ఉన్న లీ ల్యాండ్ లారి బోల్తా పడడంతో స్కూటీపై వెళ్తున్న అంజయ్య అక్కడికక్కడే మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. ఈ విషయమై సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# దోమల నివారణకు ప్రజలు చొరవ చూపాలి

## డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 12): దోమల నివారణకు ప్రజలు అందరూ చేయి కలపాల్సిన అవసరం ఎంతైనా ఉందని బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ డిప్యూటీ మేయర్ పూలపల్లి రాజేందర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని కార్పోరేషన్ పరిధిలోని 15 వ వార్డులో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డిప్యూటీ మేయర్ ముఖ్య అతిథిగా హాజరై దోమల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటేనే సీజనల్ వ్యాధులను అరికట్టవచ్చున్నారు. లేదంటే సీజనల్ వ్యాధులకు బలి కావాల్సిందేనని వివరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సందీప్ ముదిరాజ్, దశరథ్, గౌస్ కాలనీ అధ్యక్షుడు వెంకట్‌రెడ్డి, కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# దోమల నివారణకు ప్రజలు సహకరించాలి

## కార్పొరేటర్ తనయుడు, యువ నాయకుడు టింకురెడ్డి



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 12) : బండ్లగూడ జాగీర్ మున్సిపల్ కార్పోరేషన్ పరిధిలోని 16 వ వార్డులో ప్రజలు దోమల నివారణకు కృషి చేసేలా చర్యలు తీసుకుంటామని ఆ వార్డు కార్పొరేటర్ పుష్ప శ్రీనివాస్‌రెడ్డి తనయుడు, యువ నాయకుడు టింకురెడ్డి వెల్లడించారు. ఫ్రైడే డ్రైడేను పురస్కరించుకొని శుక్రవారం వార్డు పరిధిలోని పలు ప్రాంతాల్లో వర్క్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌రెడ్డితో కలిసి అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా టింకురెడ్డి మాట్లాడుతూ.. దోమల నివారణ ప్రజల సహకారంతోనే సాధ్యమవుతుందన్నారు. మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుంటే దోమల నివారణ సాధ్యమవుతుందని వివరించారు. ప్రజలు చెత్తను ఎక్కడబడితే అక్కడ వేయకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ పర్సన్న, భాగ్యనగర్ కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# అమర్నాథ్ యాత్రకు వెళ్లే భక్తులకు లెథర్ జాకెట్లు



జల్ పల్లి, మేజర్ న్యూస్ (జులై 12):అమర్నాథ్ యాత్రకు వెళ్లే భక్తులకు అక్కడి వాతావరణం ను తట్టుకునేల, ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా యాత్ర పూర్తి చేసుకోవడానికి పాత బస్తి మదీనా చౌరస్తా లో నూట ఇరువై సంవత్సరాలు చరిత్ర గల మొహమ్మద్ క్యాప్ మార్ట్. మార్ట్ లో అమర్నాథ్ యాత్రికులకు పేద మధ్య తరగతి వారు సైతం కొనుగోలు చేసే ధరలలో అందుబాటులో ఉన్నాయని మొహమ్మద్ క్యాప్ మార్ట్ యజమాని మొహమ్మద్ ఇల్యాస్ బుఖరి తెలిపారు. అమరనాథ్ యాత్రలో అవసరం అయ్యే , లేథర్ జాకెట్, రెయిన్ కోర్ట్, వింటర్ క్యాప్, ట్రావెల్ బ్యాగ్, వులేన్ సాక్స్, హ్యాండ్ గ్లోవ్స్, గొడుగు, రెయిన్ క్యాప్,లతో యాత్ర కు వెళితే ఎలాంటి ఇబ్బందులు ఉండవన్నారు.




# గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహారంపై అవగాహన కార్యక్రమం



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జులై 12):ఆమనగల్లు పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో శుక్రవారం మెడికల్ ఆఫీసర్ డాక్టర్ మంజుల, సిహెచ్ఓ విజయల ఆధ్వర్యంలో గర్భిణీ స్త్రీలకు పౌష్టికాహార ప్రాముఖ్యతపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గర్భిణీలు బిడ్డ ఎదుగుదలకు తీసుకోవాల్సిన పోశక విలువలు కలిగిన పండ్లు, పాలు, గుడ్లు, ఆకుకూరలు, కూరగాయాల పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ మంజుల, సిహెచ్ఓ విజయలు మాట్లాడుతూ తల్లిబిడ్డల సంరక్షణ కొరకు గర్భిణీలు విధిగా పోశకవిలువలతో కూడిన ఆహారపదార్థాలను తీసుకోవాలని సూచించారు. అదేవిధంగా క్రమం తప్పకుండ వైద్యపరీక్షలు నిర్వహించుకొని ఆరోగ్యంగా ఉండాలని కోరారు. పోశకవిలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవడం వల్ల తల్లి, బిడ్డలు ఆరోగ్యంగా ఉండడంతో పాటు సుఖప్రసవం జరిగేందుకు ఆస్కారముంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు విజయ, నషీమా, వైద్య సిబ్బంది, గర్భిణీ స్త్రీలు పాల్గొన్నారు.

# మేడిగడ్డతాండ వాసీకి ఓ.యు నుండి డాక్టరేట్



ఆమనగల్లు, మేజర్‌న్యూస్ (జులై 12): ఆమనగల్లు మండలం మేడిగడ్డ తాండకు చెందిన నేనావత్ రమేష్‌నాయక్ ఉస్మానియా యూనివర్సిటి డిపార్ట్‌మెంట్ ఆఫ్ కామర్స్‌లో డాక్టరేట్ పట్టా పొందారు. ఈ మేరకు ఓ.యు ప్రొఫెసర్ చెన్నప్ప మార్గదర్శకత్వంలో " పాలసీ హోల్డర్స్ శాటిస్‌ఫ్యాక్షన్ టువర్డ్స్ సర్వీసెస్ ఆఫర్ బై లైఫ్ ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా ఏ స్టడీ విత్ రెఫరెన్స్ టు హైదరాబాద్ డిస్ట్రిక్ట్ " అనే టాపిక్ పై రమేష్‌నాయక్ చేసిన పరిశోధనకు గాను ఆయనకు ఈ డాక్టరేట్ అవార్డు ఇచ్చినట్లు తెలిపారు. మారుమూల గిరిజన తాండకు చెందిన రమేష్‌నాయక్ తల్లిదండ్రులు నిరక్షరాస్యులైనప్పటికీ ఉన్నత చదువులపై ఆసక్తితో ఉస్మానియా యూనివర్సిటీలో ఎం కాంలో పోస్టుగ్రాడ్యుయేట్ పూర్తిచేసిన రమేష్‌నాయక్ ఒకవైపు చదువుతోపాటు మరోవైపు ఓయులో జరిపిన తెలంగాణ ఉద్యమంలో చురుకుగా పనిచేశారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్‌లో వివిధ హోదాలో 10 సంవత్సరాల పాటు పనిచేసి అనేక విద్యార్థి ఉద్యమాలకు నాయకత్వం వహించిన రమేష్‌నాయక్ ముఖ్యంగా గిరిజన విద్యార్థుల సమస్యలపై అనేక ఉద్యమాలు చేశాడు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ తనకు ఓయు నుండి డాక్టరేట్ అవార్డు రావడానికి సహకరించిన తల్లిదండ్రులు, ప్రొఫెసర్లు, మిత్రులందరికీ ధన్యవాదాలు తెలిపారు. రమేష్‌నాయక్‌కు ఓయు డాక్టరేట్ రావడం పట్ల పలువురు అధ్యాపకులు, విద్యార్థి సంఘ నాయకులు, గిరిజన విద్యార్థులు, తాండవాసులు హర్షం వ్యక్తం చేశారు.



బాలాపూర్ మేజర్ న్యూస్(జులై 12): మీర్పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నందిల్స్ చౌరస్తాలో బాలాజీ స్వీట్ హౌస్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర ప్రచార కమిటీ కార్యవర్గ సభ్యులు సామిడి గోపాల్ రెడ్డి ముఖ్యఅతిథి గాపాల్గొన్నారు.వచ్చిన అతిథులను ఘనంగా శాలువలతో సత్కరించి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరపల్లి యాదిరెడ్డి, రవీందర్, అభిషేక్, ఆనంద్, రమేష్, అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

# కష్టజీవులకు అండ ఎర్ర జెండా

## -నిరంతరం ప్రజాసమస్యలపైన పోరాటం చేసేది ఎర్రజెండా



చేవెళ్ల, మేజర్‌న్యూస్ (జూలై 12) ః చేవెళ్ల మండలంలోని దేవునిఎర్రవల్లి గ్రామంలో గ్రామ కార్యదర్శి పెంటయ్య అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరించడం జరిగింది. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కె.రామస్వామి హాజరై సీపీఐ జెండాను ఎగురవేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ....దేశంలో మూడవసారి అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఇప్పటికైన ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తూ.చా తప్పకుండా అమలు చేయాలని, అధిక ధరలకు కళ్లెం వేయాలని పెట్రోల్, డీజీల్ గ్యాస్ ధరలను జీఎస్టీలోకి తీసుకురావాలని రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలన్నారు. పేదరిక నిర్మూలన కోసం తక్షణమే చర్యలు చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పాలనాధికారంలోకి వచ్చి నెలలు గడుస్తున్న ఆరు గ్యారంటిల అమలు పూర్తిగా అమలు కావడం లేదని, రైతు భరోసా, రైతురుణమాఫీ, పెంచుతామన్న పింఛన్లు వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో ఏఐఏకెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎం.ప్రభులింగం, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్‌గౌడ్, బీకేఎంయూ జిల్లా అధ్యక్షుడు జె.అంజమ్మ, మండల పార్టీ కార్యదర్శి ఎం.సత్తిరెడ్డి, సహాయ కార్యదర్శి ఎండి మక్బూల్, మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు వడ్ల మంజుల, లలిత, విజయమ్మ, వెంకటమ్మ, యాదగిరి, రమాదేవి తదితరులు ఉన్నారు.

# నార్సింగి మున్సిపాలిటీలో ఫ్రైడే డ్రైడే వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్‌చైర్మెన్, వైస్ చైర్మెన్‌లు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 12) : సీజనల్ వ్యాధులను తరిమికొట్టడంలో ప్రజల భాగస్వామ్యం చాలా అవసరమని నార్సింగి మున్సిపాలిటీ చైర్మెన్ మైలారం నాగపూర్ణ శ్రీనివాస్, వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌లు అన్నారు. శుక్రవారం నార్సింగి మున్సిపాలిటీలోని 18 వార్డులలో ఫ్రై డే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి వారు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకొని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులు అయిన మలేరియా, డెంగ్యూ వంటి వ్యాధులు ప్రబలకుండా జాగ్రత్త వహించాలన్నారు. మున్సిపల్ సి బ్బంది సైతం పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు తమ వంతు చొరవ చూపుతారని వివరించారు. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, వార్డు ఆఫీసర్లు మున్సిపల్ స్టాఫ్ జవాన్లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీలు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్రైడే డ్రైడే లో పాల్గొన్న నార్సింగి వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు



గండిపేట్, మేజర్‌న్యూస్ (జులై 12) : ప్రజలు స్వచ్ఛందంగా ఫ్రై డే డ్రైడే కార్యక్రమంలో పాల్గొని సీజనల్ వ్యాధులను తరిమికొట్టాలని నార్సింగి మున్సిపాలిటీ వైస్ చైర్మెన్ గోపాల విజయ్‌బాబు అన్నారు. శుక్రవారం మున్సిపాలిటీ పరిధిలోని ఐదవ వార్డు రాజీవ్‌గృహకల్పలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమాన్ని నిర్వహించారు. అందులో భాగంగా స్థానికులకు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మున్సిపల్‌వైస్ చైర్మెన్ మాట్లాడుతూ.. ప్రజల సహకారంతోనే సీజనల్ వ్యాధులను తరిమికొట్టవచ్చున్నారు. ఇళ్లల్లో వ్యర్థ పదార్థాలను ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు జీ.శివారెడ్డి, నాయకులు శ్రీనివాస్, ఏఎన్ఎం నిర్మల, ఆశావర్కర్ సుజాత, శానిటేషన్ సూపర్‌వైజర్, బస్తీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలను ఆదుకోవడమే తమ లక్ష్యం

- హైదరాబాద్ యూత్ కరేజ్ (ఎచ్వైసీ) సల్మాన్ ఖాన్
- వైద్య పరంగా ఆదుకోవడమే కాకుండా ఆర్థికంగా సహాయం
- బొంపల్లిలో ఊపిరితిత్తులతో బాధపడుతున్న షబ్బిర్ అనే యువకుడిని పరమార్శ
- వైద్య ఖర్చుల నిమిత్తం బాధితునికి రూ.3 లక్షల ఆర్థిక సహాయం



బొంపల్లిలో బాధితుడిని పరమార్శిస్తున్న హైదరాబాద్ యూత్ కరేజ్(ఎచ్వైసీ) సల్మాన్ ఖాన్

దోమ, మేజర్‌న్యూస్ (జులై 12)ః పేద కుటుంబాలను అన్ని విధాలుగా ఆదుకోవడమే తమ లక్ష్యమని హైదరాబాద్ యూత్ కరేజ్ (ఎచ్వైసీ) సల్మాన్ ఖాన్ అన్నారు. శుక్రవారం దోమ మండల పరిధిలోని బొంపల్లి గ్రామంలో గ్రామానికి చెందిన షబ్బిర్ అనే యువకుడు గత కొన్ని రోజులుగా ఊపిరితిత్తుల వ్యాధితో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఆర్థిక పరిస్థితులు బాగా లేక ఆసుపత్రికి వెళ్లలేక ఇంటివద్దే ఆక్సిన్ అందిస్తూ కుటుంబ సభ్యులు కాపాడుకుంటున్నారు. ఈ విషయం హైదరాబాద్ యూత్ కరేజ్ (ఎచ్వైసీ) సల్మాన్ ఖాన్ దృష్టికి తీసుకెళ్లగా ఆయన బాధితుడిని పరామర్శించి వైద్య ఖర్చుల నిమిత్తం రూ.3 లక్షల ఆర్థిక సహాయం బాధితుడికి అందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ..పేద కుటుంబాలు వివిధ రోగాలతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. హైదరాబాద్ నగరమే కాకుండా ఇతర పల్లె గ్రామాలలో సైతం తాను ఎంతో మందికి సేవను అందించానని, బాధితుడిని చూస్తే బాధకల్గించిందని అన్నారు. పేద కుటుంబం కావడంతో భార్య వదిలి వెళ్లిపోవడం, తల్లి తన కుమారుడిని ఆక్సిజన్తో కాపాడుకోవడం తనకేంతో కలచివేసిందన్నారు. అందుకోసమే అతనిని ఆరోగ్య పరంగా కాపాడుకునేందుకు రూ. 3 లక్షల ఆర్థిక సహాయం అందించానని తెలిపారు. ఉన్నత స్థాయిలో ఉన్న ప్రతి ఒక్కరు పేదలకు ఎదో రూపంగా సహాయం అందించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. అనంతరం గ్రామ మైనార్జీలు సల్మానాఖాన్ను శాలువ, పూవ్వుల మాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పూడూర్ మాజీ ఎంపీటీసీ ఆదీల్, మండల కో



బాధితుడికి ఆర్థిక సహాయం అందిస్తున్న హైదరాబాద్ యూత్ కరేజ్(ఎచ్వైసీ)సల్మాన్ ఖాన్



సల్మాన్ ఖాన్ సన్మానిస్తున్న గ్రామ మైనార్టీలు.

ఆప్షన్ మాజీ సభ్యులు ఆయూబ్, సదర్ ఖలీల్ మోల్సాబ్, మహిమూద్, షఫీ, మోహిన్, రియాజ్, మోహిజ్, ముక్తార్, ఇబ్రహీం, మోసిన్, ఫైమోద్దీన్, ఇంతియాజ్, తదితరులు పాల్గొన్నారు.

# గురువులది గురుతరమైన బాధ్యత

- సర్పంచ్‌ల సంఘం మాజీ అధ్యక్షులు కె.రాజి రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న రాజిరెడ్డి

దోమ, మేజర్‌న్యూస్ (జులై 12)ః గురువుది గురుతర మైన బాధ్యత అని దోమ మండల మాజీ సర్పంచుల సంఘం అధ్యక్షులు కె రాజిరెడ్డి పేర్కొన్నారు శుక్రవారం దోమ జిల్లా పరిషత్ పాఠశాల అవరణ లో బదిలీ పై వెళ్లిన ప్రధానోపాధ్యాయులు పురందాస్ తో పాటు ఆరుగురు ఉపాధ్యాయులకు జరిగిన వీడ్కోలు నూతన ఉపాధ్యాయులకు ఏర్పాటు చేసిన స్వాగత కార్యక్రమంలో మండల విద్యాధికారి హరిచెందర్ తో కలిసి పాల్గొన్నారు. తరగతి గదిలోని ప్రతి విద్యార్థి తమ పిల్లలుగా భావించి విద్యతో పాటు సామాజిక బాధ్యతలు సైతం చెపుతూ విద్యార్థుల నుంచి ఉపాధ్యాయ బృందం ఆశించేది కేవలం రిజల్ట్స్ భవిషత్తు మాత్రమే నని రాజిరెడ్డి అన్నారు. అందుకే సొసైటీ లో గురువులకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది అన్నారు. ప్రధానోపాధ్యాయులు అనాజనేయులుగౌడ్ ఇంఛార్జి హెచ్ ఎం రాములు, మాజీ సర్పంచ్ రామచెంద్రరెడ్డి, లు మాట్లాడారు విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఉపాధ్యాయుల బదిలీ పై విద్యార్థులు కొందరు కంట తడి పెట్టారు. అనంతరం ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.

# బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులకు సన్మానం



ఉపాధ్యాయులను సన్మానిస్తున్న దృశ్యం.

దోమ, మేజర్‌న్యూస్ (జులై 12)ః దోమ మండల పరిధిలో ని దిర్సంపల్లి ప్రాథమిక పాఠశాలలో గత 14 సంవత్సరాలుగా విధులు నిర్వహించి బదిలీపై వెళ్లిన ఉపాధ్యాయులు కె. వెంకట్ రెడ్డి ఎల్ ఎఫ్ ఎల్, మొగులయ్య, రాంచంద్ర రెడ్డి,భీమ్లా, భాగ్యమ్మ,తయ్యబ బేగం అను ఉపాధ్యాయులను పాఠశాలలో ఘనంగా సన్మానించడం జరిగింది.పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఆర్. కేశవులు సార్ మాట్లాడుతు బదిలీ పై వెళ్లిన ఉపాధ్యాయులు వృత్తి ని అంకితభావంతో నిర్వహించారు ఎంతో మంది విద్యార్థులు ఈరోజు ఉన్నత చదువులు అభ్యసిస్తున్నారు, ప్రతి సంవత్సరం ఈ పాఠశాల నుండి చాలా మంది విద్యార్థులు గురుకుల సీట్లు సాధించారంటే అది ఉపాధ్యాయుల కృషే అని గుర్తు చేశారు, మీరు వెళ్లిన పాఠశాలలో ఇదే అంకిత భావంతో పని చేసి తోటి ఉపాధ్యాయులకు ఆదర్శంగా నిలవాలని గుర్తు చేశారు. ఉపాధ్యాయులకు విద్యార్థులకు విడదీయారని అనుబంధం ఉందని విద్యార్థులు భవిషత్తులో మంచి ప్రయోజకులుగా ఎదిగి ఉన్నత స్థితిలో ఉండాలని అదే ఉపాధ్యాయులకు గౌరవర్తం అని తెలియజేశారు ఈ కార్యక్రమం లో ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. వెంకటయ్య,గ్రామ మాజీ సర్పంచ్ సరిత కొండా రెడ్డి, ఎంపీటీసీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ గిరిజ, పాఠశాల ఉపాధ్యాయులు సతీష్ కుమార్, బాలు, శేఖరయ్య, మేఘమాల, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు మైనారిటీ నాయకుల సన్మానం



బదిలీ అయిన ఉపాధ్యాయులను సన్మానించిన మైనారిటీ నాయకులు

కొడంగల్, మేజర్ న్యూస్ (జూలై 12) : కొడంగల్ జిల్లా పరిషత్ బాలుర ఉర్దూ మీడియం పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న ఉపాధ్యాయులు మొహ్మద్ సలాం రావుల్‌పల్లి యూపీఎస్, తాలిబ్ అహ్మద్ హస్నాబాద్ యూపీఎస్ పాఠశాలలకు బదిలీ కావడంతో మైనారిటీ నాయకులు ఎస్ఎం.గౌసన్ ఆధ్వర్యంలో సన్మానించారు. శుక్రవారం స్థానిక మక్కా మస్జీద్‌లో వారిని పూలమాలలు, శాలువాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో షేక్ షఫీ అహ్మద్ బిన్ జుబేర్, అబ్దుల్ కరీం అష్రఫీ, సయ్యద్ వాహెద్, అబ్దుల్ జబ్బార్, అబ్దుల్ ఖాదర్, మొహ్మద్ రహీం, సిరాజుద్దీన్, రిజ్వాన్ తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకుందాం వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడదాం

- దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం
- ముఖ్య అతిథిగా పాల్గొన్న చైర్ పర్సన్ వసుపతి ప్రణీత శ్రీకాంత్ గౌడ్



మొక్కలను నాటుతున్న చైర్‌పర్సన్ వసుపతి ప్రణీత.

కీసర,మేజర్‌న్యూస్ఃపరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని వ్యాధుల బారిన పడకుండా జాగ్రత్త పడదామని దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ వసుపతి ప్రణీతశ్రీకాంత్ గౌడ్ పిలుపునిచ్చారు. శుక్రవారం దమ్మాయిగూడ మున్సిపల్ పరిధిలో ఫ్రైడే డ్రైడే కార్యక్రమంను చైర్‌పర్సన్ ప్రణీతశ్రీకాంత్‌గౌడ భస్తి దావఖాన వైద్యురాలు ఆకాంక్షతో కలసి కాలనిలో పర్యటించి పరిసరాల పరిశుభ్రత, వ్యాధుల నియంత్రణపై అవగాహన కల్పించే కార్యక్రమం చెప్పట్టారు. వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకొని సీజనల్ వ్యాధులైన మలేరియా,డెంగ్యూ వంటివి ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని సూచించారు. దమ్మాయిగూడ ఓల్డ్ విలేజ్ లో పర్యటిస్తూ గృహాల వద్ద ఉన్న హౌజ్ లలోని నిల్వ ఉన్న నీటిని తొలగించారు. అందరూ ఇలాగే పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.



కాలనిలో పరిసరాల పరిశుభ్రతపై ఆవగాహన కల్పిస్తున్న వైధ్యురాలు ఆకాంక్ష

గృహాల వద్ద పరిసర ప్రాంతాల్లో పిచ్చి మొక్కలు ఉండకుండా చూడాలని, మురికి కాలువలో నీరు నిలవకుండా చెత్తను తొలగించాలని పారిశుధ్య సిబ్బందిని ఆదేశించారు. వార్డులో ప్రతి ఇంటికి తిరుగుతూ అవగాహన కల్పించారు. మురికి కాలువలలో దోమల లార్వా వృద్ధి చెందకుండా ఉండేందుకు ఆయిల్ బాల్స్ మరియు మురికి కాలువల వద్ద బ్లీచింగ్ పౌడర్ సిబ్బందితో చల్లించారు. ముఖ్యంగా ఇళ్లలో వాడే కుండీలలోని నీటిని రెండు రోజులకొకసారి మార్చాలని, ఎక్కువ రోజులు నీటిని నిల్వ ఉంచకూడదని, కొబ్బరిబొండాలు,టైర్ లలో నీరు, ప్లాస్టిక్ వంటి వస్తువులు ఇళ్ల పరిసరాల్లో వుంచకుండా చూడాలని సూచించారు. ఎక్కువ కాలం నీరు నిల్వ వలన దోమలు ఉత్పత్తి అయ్యే అవకాశం ఎక్కువగా ఉంటుందన్నారు. ఎప్పటికప్పుడు పరిసరాలు శుభ్రం చేసుకోవాలన్నారు. ప్రజలంతా కూడా తమ ఇళ్ళ వద్ద మొక్కలను నాటి సంరక్షించుకోవాలని, పచ్చని మొక్కలతో కాలుష్యం తగ్గించవచ్చన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ రాజ మల్లయ్య, కౌన్సిలర్లు నాను నాయక్, కొత్త హేమలత, మంగల్ పురి వెంకటేష్ ,రామారం శ్రీహరి గౌడ్, సానిటరీ ఇన్స్పెక్టర్ ప్రభు, వార్డు ఆఫీసర్స్, నాయకులు కొత్త భాస్కర్ గౌడ్, కాలనివాసులు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# బోనాల జాతరకు సర్వాం సిద్ధం

- కార్పొరేటర్ బొడిగే స్వాతికృష్ణ గౌడ్

మేడిపల్లి మేజర్ న్యూస్ (జూలై 12)ః బోనాల జాతరకు పోచమ్మ తల్లి ఆలయాన్ని సర్వంగా సుందరంగా సిద్ధం చేయనున్నట్లు పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ 5వ డివిజన్ కార్పొరేటర్ బొడిగే స్వాతి కృష్ణగౌడ్ తెలిపారు. ఈ మేరకు పర్వతపూర్ పోచమ్మ కుంట చెరువు వద్ద గల పోచమ్మ తల్లి బోనాల జాతర పండుగను పురస్కరించుకొని గుడి వద్ద గల రహదారి పూర్తిగా అస్తవ్యస్తంగా ఉన్నందున రోడ్డు మరమత్తు పనులతో పాటుగా ఆలయ సుందరికరణ పనులను కమిషనర్ తో మాట్లాడి వెనువెంటనే పూర్తి చేయనున్నట్లు కార్పొరేటర్ స్వాతికృష్ణ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పుర ప్రముఖులు కాలనీవాసులు పాల్గోన్నారు.



ఏర్పాట్లను పరిశీలిస్తున్న దృశ్యం.